నేటి కందం- నేటికి అందం

జ్ఞానముతో భువిలోగల
దీనుల కాపాడు కొనెడి దీక్షను గొనుచున్
ఈనాడే స్థాపించెను
మానితుడగు బిల్లుగేట్సు మైక్రోసాఫ్టున్ !!

(5-4-1975
మైక్రోసాఫ్ట్ స్థాపన)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

ఆర్థిక సామాజిక
అసమానత పెద్ద రంది
బడుగుల బతుకులన్నీ
బయటపడని బంది
ఇన్నేళ్ల పరిపాలన
ఇచ్చినట్టి సమ న్యాయం
దేశంలో కొందరికే
దేనికింకా పెను గాయం

-వేల్పుల నారాయణ
9440433475



website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 4-4-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:191 పేజీలు:6 వెల: రూ.1/-

బిసి రిజర్వేషన్ల విషయంలో బిజెపి ద్వంద్వ వైఖరి

-బిసి కోటాపై బిజెపి, బిఆర్ఎస్ డ్రామాలు
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్
-కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని కలిసిన తెలంగాణ నేతలు

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బిసి రిజర్వేషన్ల విషయంలో బిజెపి ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిసి కోటాపై బిజెపి, బిఆర్ఎస్ డ్రామాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బిసిలకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసన సభలో చట్టం చేయడంపట్ల కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, బిసి ఎమ్మెల్యేలు, ఎంపిలు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో బిసి కోటాకు బిజెపి మద్దతు ఇచ్చిందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చట్టం తీసుకొచ్చామన్నారు. ఇడబ్ల్యుఎస్‌లకు పది శాతం రిజర్వేషన్లు ప్రధాని మోడీ ఇవ్వలేదా? అని పొన్నం ప్రశ్నించారు. ఓసి జనాభాయే 10 నుంచి 12 శాతం ఉంటుందని, పది శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అడిగారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రాజకీయం వద్దని గతంలోనే విజ్ఞప్తి చేశామని, ఇడబ్ల్యుఎస్‌లకు ఇచ్చిన పది శాతంలో ముస్లింలు లేరా? అని నిలదీశారు. మరి ఇడబ్ల్యుఎస్‌లో ముస్లిం రిజర్వేషన్లు బిజెపి ఎలా సమర్థించిందని అడిగారు. ఇడబ్ల్యుఎస్‌లకు తెరుచుకున్న డోరు బిసిలకు ఎందుకు తెరుచుకోవడంలేదని పొన్నం ధ్వజమెత్తారు. బిజెపి మతం పేరుతో ఓట్లు అడుగుతోందని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసింది తమ ప్రభుత్వమేనని టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కులగణన చేశామని, బిసిల రిజర్వేషన్ల విషయంలో ఒక మెట్టు దిగడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మంత్రివర్గ విస్తరణ అనేది ఎఐసిసి పరిధిలోని అంశం అని, గుజరాత్‌లో బిసి జాబితాలోనే ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిసిలకు రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బిసి సంఘాలు, తెలంగాణ కాంగ్రెస్ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధర్నా చేసిన విషయం తెలిసిందే.

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం..

-రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);:నగరంలో భారీ వర్షం కురిసింది. సిటీలోని పలు ప్రాంతాల్లో వర్షం పడుతోంది. నగరంలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్ నగర్, యూసుఫ్ గూడ, మాదాపూర్, కొండాపూర్, కూకట్ పల్లి, మియాపూర్, ఆల్విన్ కాలనీ, నిజాంపేట, ప్రగతి నగర్, బాచుపల్లి, మూసాపేట, బోయిన్ పల్లి, అమీర్ పేట్, పంజాగుట్టా, లడ్డీకపూల్, నాంపల్లి, కోఠి, కాచిగూడ, నాచారం ,ఉప్పల్ ,సికింద్రాబాద్ వంటి ఏరియాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ వర్షం కురుస్తోంది. మరికొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోంది. హైదరాబాద్ తోపాటు పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. ఇవాళ ఉదయం నుంచి కొన్ని ప్రాంతాల్లో మెఘాలు కమ్ముకుని వాతావరణం చల్లబడి ఉంది. మరోవైపు, రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో వడగండ్ల వర్షం పడే అవకాశం ఉందని హెచ్చరించింది.

వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసిన సీఎం

హైదరాబాద్, ఏప్రిల్ 3:అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీసు, హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు.

పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన..

-పార్టీలతో సంబంధం లేకుండా సభలోని సభ్యులందరూ దీనికి ఆమోదం

న్యూఢిల్లీ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ;: రెండు తెగల మధ్య రేగిన విబేధాల కారణంగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్లు చెలరేగాయి. పరిస్థితిని అందుపులోకి తీసుకువచ్చేందుకు.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది..మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. పార్టీలతో సంబంధం లేకుండా సభలోని సభ్యులందరూ దీనికి ఆమోదం తెలిపారు. దీన్ని ధ్రువీకరిస్తూ.. ఒక చట్టబద్ధమైన తీర్మానాన్ని ఆమోదించారు. బిల్లుకు ఆమోదం తెలిపినప్పటికి.. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలకు కేంద్రమే కారణం అంటూ విపక్షాలు విమర్శలు చేశాయి. సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. "ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంది. గత నాలుగు నెలలుగా మణిపూర్‌లో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోలేదు. మైతి, కుకి తెగల మధ్య చర్చలు జరపడమే ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం" అన్నారు. కేంద్ర ప్రభుత్వం బుధవారం నాడు.. లోక్‌సభలో వక్ఫ్ బిల్లు 2025 ప్రవేశపెట్టింది.

ఈ క్రమంలో దీనిపై చర్చించేందుకు.. బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం తెల్లవారుజాము 2 గంటల వరకు సుదీర్ఘ సమయం పాటు సభ కొనసాగింది. ఈ క్రమంలోనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం తెల్లవారుజామున ఉదయం 2 గంటలకు మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధింపుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టారు. సుమారు 40 నిమిషాల పాటు దీనిపై చర్చించారు. అనంతరం సభ ఈ తీర్మానాన్ని వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. "మొత్తం మీద మణిపూర్‌లో పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. ప్రజలు శిబిరాల్లో ఉన్నంత వరకు, పరిస్థితి సంతృప్తికరంగా ఉందని చెప్పడం భాగ్యం కాదు. మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది'' అని తెలిపారు. హైకోర్టు ఆదేశం తర్వాతనే మణిపూర్‌లో హింస చెలరేగిందని అమిత్ షా చెప్పుకొచ్చారు. "హైకోర్టు ఆదేశాలు వెలువడిన రోజే.. మేము కేంద్ర బలగాలను వాయుమార్గంలో మణిపూర్‌కి పంపాము. మా వైపు నుండి చర్యలను తీసుకోవడంలో, పరిస్థితిని అదుపు చేయడంలో ఎటువంటి ఆలస్యం జరగలేదు" అని స్పష్టం చేశారు. 2023 మేలో ప్రారంభమైన హింసలో ఇప్పటివరకు 260 మంది మరణించారని.. వారిలో 80 శాతం మంది గొడవలు ప్రారంభం అయిన తొలి నాళ్లలోనే అనగా మే నెలలోనే ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా చెప్పుకొచ్చారు."సుమారు ఒక దశాబ్దం పాటు మణిపూర్‌లో చెదురుమదురు హింస కొనసాగింది. ఫలితంగా ఇక్కడ ఇప్పటి వరకు సుమారు 750 మంది ప్రాణాలు కోల్పోయారు. 1997-98లో కుకి-పైతి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఈ గొడవల్లో సుమారు 352 మంది మరణించారు. 1990లలో మెయిటే-వంగల్ ఘర్షణల్లో 100 మందికి పైగా మరణించారు. అప్పటి ప్రధానమంత్రి, అప్పటి హోంమంత్రి కానీ మణిపూర్‌ను సందర్శించలేదు" అని అమిత్ షా విమర్శించారు. మణిపూర్‌లో దశాబ్దాలుగా గొడవలు జరుగుతున్నప్పటికి.. కేవలం బీజేపీ పాలనలో మాత్రమే హింస చెలరేగిందని ఒక అభిప్రాయం ప్రచారంలోకి వచ్చిందని.. అది సరైనది కాదన్నారు అమిత్ షా. రాష్ట్రపతి పాలనకు సంబంధించి చర్చలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్.. తమ పార్టీ ఈ తీర్మానానికి మద్దతు ఇస్తుందన్నారు. అయితే రాష్ట్రంలో శాంతి, భద్రతలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇరు వర్గాల మధ్య చర్చలను ప్రోత్సాహించాల్సిందిగా కోరారు. అలానే టీఎంసికి చెందిన సయాని ఘోష్ మాట్లాడుతూ, తమ పార్టీ కూడా ప్రెసిడెంట్ రూల్ తీర్మానానికి మద్దతు ఇస్తుందని, అయితే త్వరితగతిన శాంతిభద్రతలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

దక్షిణ భారతంలో వడగళ్ల వానలు, ఉరుములతో కూడిన వర్షాలు

-ఉత్తర భారత్‌లో పెరుగుతూ వస్తున్న వేడి

న్యూ దిల్లీ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భారత్‌లో విభిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓ వైపు దక్షిణ భారతంలో వడగళ్ల వానలు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరో వైపు ఉత్తర భారత్‌లో వేడి పెరుగుతూ వస్తున్నది. మధ్య మహారాష్ట్ర, దిగువ స్థాయి నుంయి కొమోరిన్ ప్రాంతం దిశగా ద్రోణి ప్రభావం కొనసాగుతున్నది. ఛత్తీస్‌గఢ్, దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక, కేరళ, మాహేలోని వివిధ ప్రాంతాల్లోనూ ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. మధ్యప్రదేశ్, విదర్భ, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడలోని వివిధ ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. మెరుపులు, వడగళ్లు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఒడిశా, కొంకణ్, గోవా, కోస్టల్ కర్ణాటక, పశ్చిమ బెంగాల్‌లోని మైదానాలు, గుజరాత్‌లోని పలు చోట్ల జల్లులుపడే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ఉత్తరభారతంలో వేడి పెరుగుతోందని తెలిపింది. ఢిల్లీ ఎన్‌సీఆర్‌తో సహా మొత్తం ఉత్తర భారతదేశంలో మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా పగటి ఉష్ణోగ్రత పెరుగుతున్నాయని.. రాబోయే రెండు-మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అంచనా వేసింది. రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే ఛాన్స్ ఉందని తెలిపింది. ఫలితంగా రాబోయే ఐదురోజుల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. పర్వతాల నుంచి వైదానాల వరకు ఎండలు మండుతున్నాయి. రాబోయే ఆరు రోజుల్లో వాయువ్య భారతదేశంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా మూడు నుంచి ఐదు డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. అయితే మధ్య భారతదేశం, మహారాష్ట్రలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రాబోయే రెండు రోజుల్లో రెండు నుంచి నాలుగు డిగ్రీల దాకా తగ్గే అవకాశం ఉందని.. ఆ తర్వాత నాలుగు రోజుల్లో నాలుగు డిగ్రీల వరకు పెరుగుతాయని అంచనా వేసింది. ఈ నెల 7 వరకు రాజస్థాన్‌లో వడగాలులు వీస్తాయని, గుజరాత్‌లో వేడి వాతావరణం ఉంటుందని చెప్పింది. ఏప్రిల్ 1న, సౌరాష్ట్ర, కచ్‌లోని సురేంద్రనగర్‌లో గరిష్ఠంగా 42.3 డిగ్రీలుగా నమోదైంది. ఇక అరుణ్‌చల్ ప్రదేశ్‌లో వర్షాలు కురుస్తున్నాయి. భారత్-మయన్మార్‌ను కలిసే జాతీయ రహదారి 113 తెగిపోయింది. దాంతో రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది.

హెచ్ సియు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు కొట్టివేతపై హైకోర్టు స్టే

-పిటిషన్ పై విచారణ ఏప్రిల్ 7 వరకు వాయిదా ..

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్ సియు)కు సంబంధించిన భూముల వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. వర్సిటీ విద్యార్థులు ఆందోళనకు దిగడంతో వందల మంది పోలీసుల బందోబస్తు మధ్య అక్కడ జేసీబీలతో చెట్లను తొలగిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. దీంతో కొందరు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ భూముల వ్యవహారంపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. హెచ్ సియు కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్లు కొట్టివేతపై స్టే విధించింది. ఈ పిటిషన్ పై విచారణ ఏప్రిల్ 7 వరకు వాయిదా వేసిన హైకోర్టు.. అప్పటి వరకు అక్కడ చెట్లు కొట్టివేయవద్దని ప్రభుత్వానికి ఆదేశించింది. అయితే, హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ చెట్లు కొట్టివేత కొనసాగుతుందని పిటీషనర్ తరఫు లాయర్ నిరంజన్ రెడ్డి ఆధారాలు చూపించారు. అలాగే, ఆధారాలు కోర్టుకు సమర్పిస్తున్న విద్యార్థుల మీద కేసులు పెడతు న్నారని కోర్టుకు తెలిపారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై విచారణ.. తుది తీర్పును రిజర్వ్ చేసిన 'సుప్రీం కోర్టు'

న్యూ దిల్లీ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ బెంచ్ ఎదుట స్పీకర్ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధింపుపై ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవన్నారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైందని.. ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని తెలిపారు. రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైందని.. ప్రస్తుత అంశానికి సరిపోదని సింఘ్వి పేర్కొన్నారు. అయితే, జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ రాణా కేసులో జోక్యం చేసుకొని అనర్హత విధించిందని ప్రస్తావించారు. మీ దృష్టిలో 'రీజనబుల్ టైమ్' అంటే ఏంటని సింఘ్విని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదులు తీరు పూర్తిగా మారిపోతుందని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలను మరోసారి ధర్మాసనం ఎదుట పాడి కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచైనా రక్షణ ఉంటుందని భావించారని న్యాయవాది సుందరం పేర్కొన్నారు. కనీసం సీఎం స్వీయ నియంత్రణ పాటించలేరా?.. గతంలో ఎలాంటి ఘనే జరిగిన తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా? అని అంటూ సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని సింఘ్వి తెలుపగా.. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతమని పక్కన ధర్మాసనం పక్కనపెట్టింది. సీఎం మాటలు కోర్టు ధిక్కారం కిందకు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాము సంయమనం పాటిస్తున్నామని.. మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే కోర్టు కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూశారని స్పీకర్ కార్యదర్శి తరఫు న్యాయవాది పేర్కొనగా.. సింగిల్ జడ్జి సూచనలు పాటిస్తే కేసు ఇక్కడి వరకు వచ్చేది కాదని.. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాతే నోటీసులు ఇచ్చారని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు.

హెచ్‌సీయూలో సంబురాలు.. సుప్రీంకోర్టు తీర్పుపై విద్యార్థుల హర్షం..

హైదరాబాద్, ఏప్రిల్ 3:కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. భూముల్లో ప్రభుత్వ చర్యలన్నీ తక్షణం ఆపేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టు పరిశీలించింది. వార్తా కథనాలను జస్టిస్ గవాయ్ ముందు అమికస్ క్యూరీ మెన్షన్ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా చేర్చింది కోర్టు. హైకోర్టు రిజిస్ట్రార్ నివేదిక ఫొటోలు చూస్తే పరిస్థితి అర్థమవుతుందన్నారు. వందల యంత్రాలు మోహరించాల్సిన అవసరమేంటని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఇది చాలా తీవ్రమైన అంశం అని కోర్టు పేర్కొంది. 3 రోజుల్లో 100 ఎకరాల్లో చెట్లు కొట్టివేత చిన్న విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. చెట్ల కొట్టివేతకు అనుమతి తీసుకున్నారా..? అని కోర్టు ప్రశ్నించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఒక్క చెట్లు కూడా నరికివేయొద్దని కోర్టు ఆదేశించింది. అఫిడవిట్ దాఖలు చేయాలని సీఎస్‌ను కోర్టు ఆదేశించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు చేపట్టొద్దని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వం మార్చి 15న వేసిన కమిటీ అధికారులూ జవాబు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ఉల్లంఘనలు జరిగితే సీఎస్ వ్యక్తిగత బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం.. దామోదర్ రాజనర్సింహ

మెదక్, ఏప్రిల్ 3: ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా ఆందోల్ ? జోగిపేట కేంద్రంలోని మార్కెట్ గంజ్ లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యంను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లను, ఇండ్ల స్థలాలను అందజేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ఒక కోటి 81లక్షల 696 మెట్రిక్ టన్నుల సన్నబియాన్ని ప్రతి కుటుంబంలోని సభ్యులకి 6 కిలోల చొప్పున సన్న బియ్యంను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లాలోని 846 చౌక ధరల దుకాణాల ద్వారా 3లక్షల 78, 728 తెల్ల రేషన్ కార్డులు, అందులో 26, వేల 115 అంత్యోదయ కార్డులు, 100 అన్నపూర్ణ కార్డుల ద్వారా 12 లక్షల 32,274 మంది సభ్యులకు సన్నబియ్యం పంపిణీ ద్వారా లబ్ధి చేకూరుతుందని మంత్రి వెల్లడించారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకు ఆరుకిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35కిలోల చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 లోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులందరికి నాణ్యమైన బియ్యాన్ని అందజేస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మాధురి, ఆర్డీఓ పాండు, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, అంబదాసు, నియోజకవర్గ నాయకులు సురేందర్ గౌడ్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వేయి స్తంభాల శ్రీ సీతారామచంద్రస్వామికి 'లక్ష పుష్పార్చన'

హనుమకొండ ఏప్రిల్ 3: చారిత్రక వేయి స్తంభాల రుద్రేశ్వరాలయంలో వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణ బ్రహ్మోత్సవాలు 5వ రోజుకు చేరుకున్నాయి. గురువారం ఉదయం స్వామివార్లకు ప్రత్యేక పూజలు పండితులు గుదిమెళ్ల విజయ్‌కుమా రాచార్యులు నిర్వహించి శ్రీసీతారా మచంద్రస్వామిని రాజీవ లోచనుడిగా అలకరించి హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా భక్తులందించిన లిల్లీ, చామంతి, 3 రకాలు గులాబీ, కనకాంబరాలు, సెంటుమల్లెలు, లక్ష పుష్పాలతో లక్ష రామనామస్తోత్రాలు సీతాలక్ష్మణస్తోత్రాలతో లక్షపుష్పార్చన వైభవంగా నిర్వహించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. అనంతరం స్వామివారికి చిత్రాన్న నైవేద్యం సమర్పించి నీరాజన మంత్రపుష్పాలు, మహిళలు మంగళ హారతులు స్వామివారికి సమర్పించారు. అర్చకులు గంగు మణికంఠ శర్మ, ప్రణవ్‌లు వైదిక కార్యక్రమాలు నిర్వర్తించారు.

ఆహ్వాన పత్రిక

సర్వజన సాహితీ సామాజిక సేవ సంస్థ (SSSSS)
ఆధ్వర్యంలో....

ఉగాది, రమజాన్ పండుగలు పూర్తైన శుభ సందర్భంగా...

అలాయ్ బలాయ్ కవుల ఆత్మీయ కలయిక
కవి సమ్మేళనం, అంశం : ప్రపంచశాంతి

వేదిక : త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్.
తేది : 5-04-2025 శనివారం రోజున సాయంత్రం : 4.00 గం॥ల నుండి

సభాధ్యక్షులు : మొహమ్మద్ అబ్దుల్ రషీద్, తెలుగు రచయిత, అనువాదకులు, కవి
ఉగాది ప్రాశస్త్యం : శ్రీ దైవజ్ఞ శర్మ సంఖ్యాశాస్త్ర నిపుణులు
పవిత్ర రమజాన్ ప్రవచనాలు : శ్రీ అబ్దుల్ వహీద్, ప్రముఖ గజల్ కవి, రచయిత

ముఖ్య అతిథులు :
శ్రీ నాళేశ్వరం శంకరం గారు - ప్రముఖ వక్త, విమర్శకులు, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు
శ్రీ ఆచార్య టి. గౌరి శంక

మానవాళికి అమూల్య సేవలు అందిస్తున్న జిత్తులమారి ఎలుకలు

(04 ఏప్రిల్ "ప్రపంచ ఎలుకల దినం" సందర్భంగా)

మానవుడి జన్యు డిఎన్ఏతో దాదాపు 99 శాతం పోలి ఉన్న చురుకైన జంతువు ఎలుక. ప్లేగ్ లాంటి భయానక వ్యాధుల వ్యాప్తికి కారణమైన ఎలుకలు, పర్యావరణ హితవరులుగా ప్రధాన భూమికను నిర్వహిస్తున్నప్పటికీ మన నిత్యజీవితంలో ద్వేషాన్ని మాత్రమే చవి చూస్తున్నాయి. ఇంట్లోని కన్నాల్లో లేదా పై కప్పులు లేదా స్టోర్ రూమ్‌లను తమ ఆవాసాలుగా చేసుకొని దొంగ చాటున ఆహార పదార్థాలను/ ధాన్యాలను తినడం, పలు వస్తువులను కొరికి రంధ్రాలు చేయడంతో కుటుంబ సభ్యుల కోపానికి కారణం కావడం, రొటెంటిసైడ్ మందు పెట్టి చంపే వరకు వెళ్లడం జరుగుతోంది. వినాయకుడి వాహనంగా పూజలు అందుకుంటున్నప్పటికీ ఎలుకలు అంటే మనుషులు తమ ఆవేశాన్ని, ప్రతాపాన్ని వాటి పై చూపుతారు. ప్రత్యేక లక్షణాలు కలిగిన ఎలుకలు చాలా చురుకుగా కదులుతూ విలక్షణ గుణాలను ప్రదర్శిస్తాయి. పలు విధాలుగా మానవాళి సంక్షేమానికి కారణం అవుతున్న ఎలుకలను సాదు జంతువులుగా కూడా పెంచుకోవడం కొన్ని కుటుంబాల్లో జరుగుతుంది. ప్రత్యేక ప్రయోజనాలు కలిగిన ఎలుకల జాతి పట్ల ప్రేమ, సంరక్షణ, శ్రద్ధ లాంటివి చూపడం మన కర్తవ్యం అని తెలుసుకోవాలి.

ప్రపంచ ఎలుకల చరిత్ర:

పెద్ద తోకతో మధ్యస్థ ఆకారం కలిగిన ఎలుకలు జంతుశాస్త్ర పరంగా "మురాయిడే" అనే జాతికి చెందినవిగా వర్గీకరించబడింది. అద్భుత అలవాట్లు, చలాకీతనం కలిగిన ఎలుకలు 2 లక్షల ఏండ్ల క్రితంతో మొదలై డైనోసార్ల యుగం దాచుతూ నేటి వరకు మానవ ఆవాసాల్లో ఒక కుటుంబ సభ్యుడి వలె బతుకుతూ ఉన్నాయి.

ప్రపంచ ఎలుకల దినం:

అన్ని రకాలైన జంతువులు, వృక్ష జాతుల వలె ఎలుకలు కూడా పలు ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ఎలుకల జాతి చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని ఎలుకలను కూడా సాదు కావడానికి ప్రయత్నాలు చేసే కుటుంబాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా పలు ప్రయోజనాలు ఉన్న ఎలుకలను కాపాడుకోవడం, వాటికి తగు ఆహారం అందించడం లాంటి చర్యలను తీసుకోవలసిన అవసరాన్ని అవగాహన పర్చడానికి ప్రతి ఏట 04 ఏప్రిల్‌న "ప్రపంచ ఎలుకల దినం లేదా వరల్డ్ ర్యాట్ డే" పాటించుట 2002 నుంచి ఆనవాయితీగా మారింది.

ఎలుకల వల్ల వ్యాపించే వ్యాధులు:

ఆసియా ప్రాంతాల్లో కనిపించినా ఎలుకలు కాల క్రమంలో మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా ప్రాంతాలకు వ్యాపించాయి. మానవ పరిణామ క్రమానికి సాక్షులుగా నిలబడిన ఎలుకల వల్ల మానవాళికి ప్లేగ్, హంటావైరస్ పల్మొనరీ సిండ్రోమ్, హెమొర్రాగిక్ ఫీవర్, రాట్-బైట్ ఫీవర్, సాల్మొనెల్లోసిస్, టైఫస్, ఎరినావారస్, తులరేమియా, లింఫోసైటిక్ కోరియోమెనింజైటిస్, లెప్టో ఫీవర్ లాంటి వ్యాధులు వ్యాపిస్తాయి.

ఎలుకల ప్రధాన ప్రయోజనాలు:

మానవాళికి ఎలాంటి హానిని తలపెట్టని ఎలుకలు మనిషి కోపాన్ని మాత్రమే చూస్తూ వస్తున్న జంతువులు. సాదు ఎలుకల వల్ల ఎలాంటి హాని ఉండదు. వాచిని జాగ్రత్తగా పెంచుకునా వారికి ఎలాంటి వ్యాధులు వ్యాపించవు. పర్యావరణ, జీవ వైవిధ్యాలను కాపాడడంలో ఎలుకలు తమ బాధ్యతలను నిర్వహిస్తున్నాయి. క్రిమి కీటకాలు జనాభా నియంత్రించడం, ఇతర జంతువులకు ఆహారంగా ఉపయోగపడడం, ఆహార చక్రం అదుప చేయడం, విత్తనాలను వ్యాప్తి చేయడం, జీవ వైవిధ్యాలను పెంచి పోషించడం, మానవ సంబంధ ఔషధాల పని తీరును నిర్ధారించడానికి ఎలుకలపై ప్రయోగించే పరిశోధనలకు ఉపకరించడం, జీవ వ్యవస్థలపై ఔషధాల ప్రభావాలను తెలుసు కోవడం, జన్యుపరమైన/న్యూరోబయాలజీ సంబంధ పరిశోధనలకు వాడడం లాంటి పలు ప్రయోజనాలు ఉన్నాయి.

కొంత అసౌకర్యాన్ని కల్పిస్తున్నప్పటికీ ఎలుకల జాతికి ఆహారాన్ని అందిస్తూ కాపాడుకోవడం మన ననీన అవసరం అని తెలుసుకుందాం. జిత్తులమారి ఎలుకలను సాదు జంతువులుగా పెంచుకుందాం.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

డిజిటల్ చెల్లింపుల్లో భారత్‌ను అగ్రగామిగా నిలపడంలో ఆర్బీఐది కీలకపాత్ర : రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:ఈ రోజు ముంబయిలో జరిగిన భారతీయ రిజర్వ్ బ్యాంకు 90వ వార్షికోత్సవం ముగింపు కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. దేశాభివృద్ధి కథలో ఆర్బీఐ కేంద్ర బిందువుగా ఉందని చెప్పారు. స్వాతంత్ర్యానికి పూర్వం పేదరికంతో ఇబ్బంది పడుతున్నప్పటి నుంచి ప్రపంచ అగ్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా మారే వరకు దేశం సాగించిన ప్రయాణానికి సాక్షిగా నిలిచిందని పేర్కొన్నారు.

దేశంలో ముఖ్యమైన సంస్థల్లో ఒకటిగా ఆర్బీఐ రూపాంతరం చెందిందని రాష్ట్రపతి అన్నారు. సామాన్య వ్యక్తి జేబులోని కరెన్సీ నోటుపై పేరు మినహా వారితో ప్రత్యక్ష అనుబంధం లేకపోయినప్పటికీ, వారి ఆర్థిక లావాదేవీలను బ్యాంకులు, ఇతర సంస్థల ద్వారా పరోక్షంగా ఆర్బీఐ నియంత్రిస్తుందని వివరించారు. అలాగే ఆర్థిక వ్యవస్థను నిర్వహించే ఆర్బీఐపై ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని ఆమె తెలిపారు.

తొమ్మిది దశాబ్దాల ప్రయాణంలో ఆర్బీఐ సాధించింది ఈ నమ్మకాన్నే అని చెప్పారు. ధరల స్థిరీకరణ, వృద్ధి, ఆర్థిక స్థిరత్వం అనే లక్ష్యాలను నిలకడగా కొనసాగించడం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ విశ్వాసాన్ని పొందగలిగిందని తెలిపారు. మన దేశ అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా ఆర్బీఐ కూడా మార్పులను స్వీకరించింది. 1990ల్లో ఆర్థిక సరళీకరణల నుంచి కొవిడ్ - 19 మహమ్మారి వరకు క్లిష్టమైన సవాళ్లు ఎదురైన సందర్భాల్లో స్థిరత్వాన్ని ప్రదర్శించిందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచీకరణ విస్తరిస్తున్న సమయంలో, అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ దృఢంగా ఉండేలా చర్యలు తీసుకుందని తెలిపారు.

డిజిటల్ చెల్లింపుల్లో భారత్‌ను అగ్రగామిగా నిలబెట్టడంలో ఆర్బీఐ కీలకపాత్ర పోషించిందని రాష్ట్రపతి అన్నారు. దేశంలో చెల్లింపుల మౌలిక నదుపాయాలను నిరంతరం ఆధునికీకరిస్తూ, డిజిటల్ లావాదేవీలు సులభంగా, సమర్థంగా, సురక్షితంగా ఉండేలా ఆర్బీఐ భరోసా కల్పించదని పేర్కొన్నారు. తక్షణ చెల్లింపులు, తక్కువ వ్యయంతో కూడిన లావాదేవీలతో పాటు ఆర్థిక సమ్మిళితత్వాన్ని పెంపొందించడం ద్వారా ఆర్థిక కార్యకలాపాల్లో విప్లవాత్మక మార్పులకు యూపీఐ తరహా ఆవిష్కరణలు నాంది పలికాయని తెలిపారు. చెల్లింపులకు అతీతంగా శక్తిమంతమైన ఫిన్-టెక్ వ్యవస్థను ఆర్బీఐ ప్రోత్సహించిందని చెప్పారు.

భారత్ తన స్వాతంత్ర్య శతాబ్ది దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో వినూత్నమైన, అనుకూలమైన, అందరికీ అందుబాటులో ఉండే ఆర్థిక వ్యవస్థను 'వికసిత్ భారత్ 2047' లక్ష్యం కోరుకుంటోందని రాష్ట్రపతి అన్నారు. ముందున్న మార్గంలో కొత్త సమస్యలు, సవాళ్లు ఎదురవుతాయని అభి ప్రాయపడ్డారు. వాటిని ఎదుర్కోవడంలో స్థిరత్వం, ఆవిష్కరణలు, సమ్మిళితత్వానికి కట్టుబడి ఉంటూ ఆర్బీఐ కీలకంగా వ్యవహరిస్తుందని, భవిష్యత్తులో అభివృద్ధి, అంతర్జాతీయ నాయకత్వం దిశగా దేశాన్ని నడిపిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణంలో ద్రవ్య, ఆర్థిక స్థిరత్వానికి సంరక్షకురాలిగా, దృఢమైన బ్యాంకింగ్ వ్యవస్థను అందించి, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ.. ఆర్థిక రంగంపై నమ్మకాన్ని కాపాడుతుందని ఆమె పేర్కొన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఒక బిలియన్ టన్నుల స్థాయిని దాటిన భారత్ బొగ్గు రంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:ఒక అసాధారణ విజయం.. భారత బొగ్గు రంగం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఉత్పాదన ఒక బిలియన్ టన్నుల (బీటీ) స్థాయిని అధిగమించింది. ఇంతకు ముందు కనివిని ఎరుగని ఈ ఘట్టం ఉత్పత్తిని పెంచడానికి, రవాణాను వ్యవస్థీకరించడానికి, దేశ ఇంధన భద్రతను బలపరచడానికి బొగ్గు శాఖ అలుపెరుగక చేసిన కృషిని స్పష్టం చేస్తోంది.

బొగ్గు మొత్తం ఉత్పత్తి 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఒక బిలియన్ టన్నుల స్థాయిని అధిగమించి, ప్రస్తుతం 1047.57 మెట్రిక్ టన్నులకు (తాత్కాలిక అంచనా) చేరుకొంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 997.83 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో పోల్చి చూస్తే 4.99 శాతం మేరకు చెప్పుకోదగ్గ వృద్ధిని నమోదు చేసింది. వాణిజ్య, సొంత, ఇతర సంస్థలు కూడా బొగ్గు ఉత్పత్తిలో మహత్తరమైన స్థాయిలో 197.50 మెట్రిక్ టన్నుల (తాత్కాలికం) ఉత్పత్తిని సాధించాయి. ఇది గత సంవత్సరం నమోదైన 154.16 మెట్రిక్ టన్నుల స్థాయి కన్నా 28.11 శాతం వృద్ధిని సూచిస్తోంది.

బొగ్గు తరలింపులో కూడా ప్రశంసాపూర్వకమైన వృద్ధి కనిపించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం బొగ్గు రవాణా ఒక బిలియన్ టన్ను (బీటీ) ని దాటి, 2023-24 ఆర్థిక సంవత్సరంలోని 973.01 మెట్రిక్ టన్నులతో పోలిస్తే 5.34 శాతం అధికంగా 1024.99 మెట్రిక్ టన్నులుగా నమోదైంది. . వాణిజ్య , సొంత, ఇతర సంస్థల నుంచి బొగ్గు రవాణా సైతం గణనీయంగా పెరిగి, మునుపటి సంవత్సరంలోని 149.81 మెట్రిక్ టన్నుల కన్నా 31.39 శాతం వృద్ధిని చూపి 196.83 మెట్రిక్ టన్నులకు చేరుకొంది.

ఈ ఘట్టం అంతకంతకూ పెరుగుతున్న ఇంధన అవసరాలను తీర్చడానికి సమర్థమైన పంపిణీ చర్యలు చేపడుతూనే దేశంలో బొగ్గు ఉత్పత్తిని పెంచడంలో భారతదేశం సాధిస్తున్న ప్రగతిని స్పష్టం చేస్తోంది. దేశ ఇంధన భద్రతకు, ఆర్థిక దృఢత్వానికి దన్నుగా నిలవడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ స్వయంసమృద్ధిని ప్రోత్సహించడం, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడంతోపాటు దీర్ఘకాలం మనుగడలో ఉండగలిగే గనుల తవ్వకం వద్ధతులను ముందుకు తీసుకుపోవడానికి కట్టుబడి ఉంది.

రౌండ్ టేబుల్ సమావేశంలో భారత్, చిలీ మైనింగ్ రంగ సహకారం బలోపేతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:మైనింగ్ రంగంలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో భారత్-చిలీ మైనింగ్ పరిశ్రమల రౌండ్ టేబుల్ సమావేశంలో కీలక చర్చలు జరిగాయి. భారత ఉన్నత స్థాయి ప్రతినిధి బృందానికి బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి నేతృత్వం వహించారు. గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వీ.ఎల్.కాంతారావు, మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు, కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్), హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్), హిందాల్కో వేదాంత, అదానీ, జేఎస్‌డబ్ల్యూ, జేఎస్‌ఎల్ వంటి ప్రముఖ భారతీయ కంపెనీల సీఎండీలు, సీఈఓలు భారత ప్రతినిధి బృందంలో ఉన్నారు. చిలీ ప్రతినిధి బృందానికి చిలీ గనుల శాఖ మంత్రి హెచ్.ఈ.అరోరా విలియమ్స్ నేతృత్వం వహించారు.

రాగి, లిథియం, ఇతర కీలక ఖనిజాలకు సంబంధించి చిలీతో సహకారాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని శ్రీ జి.కిషన్ రెడ్డి ప్రధానంగా తెలియజేశారు. దేశ పారిశ్రామిక వృద్ధి, సుస్థిర ఇంధనానికి పరివర్తనలో ఈ ఖనిజాలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ముఖ్యంగా ప్రస్తావించారు.

చిలీ గనుల మంత్రి అరోరా విలియమ్స్ మాట్లాడుతూ.. ప్రపంచ మైనింగ్ రంగంలో ముఖ్యంగా రాగి, లిథియంలో చిలీ నాయకత్వం గురించి మాట్లాడారు. రెండు దేశాల ఖనిజ అవసరాలను తీర్చడానికి, హరిత సాంకేతికతలకు పరివర్తన చెందడానికి సహాయపడేందుకు భారత్‌తో సహకారాన్ని పెంచుకోవటంపై ఉత్సాహంగా ఉన్నట్లు తెలియజేశారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఇంటర్నేషనల్ కాపర్ అసోసియేషన్ నిర్వహించింది. ఖనిజ అన్వేషణ, సుస్థిర మైనింగ్ పద్ధతులు, విలువ ఆధారిత ఖనిజ ప్రాసెసింగ్‌తో సహా మైనింగ్ రంగంలోని వివిధ కీలక విభాగాలల్లో ద్వైపాక్షిక సహకారాన్ని పెంచుకోవటంపై భారత్ దృష్టి సారించింది. భూగర్భ శాస్త్రం, ఖనిజ వనరులపై ప్రస్తుతం ఉన్న భారత్-చిలీ అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించడం, కీలకమైన ఖనిజాలకు సంబంధించి సహకారం కోసం మరింత దృఢమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఫ్రేమ్‌వర్క్ ఉండేలా చూసుకోవటంపై కూడా చర్చలు జరిగాయి.కీలకమైన ఖనిజాలైన రాగి, లిథియంతో పాటు భూమిలో దొరికే అరుదైన మూలకాలకు భారత్‌లో డిమాండ్ పెరుగుతూనే ఉన్నందున ఎలక్ట్రిక్ రవాణా, పునరుత్పాదక శక్తి, ఎలక్ట్రానిక్స్ తయారీ వంటి రంగాల్లో ఈ ఖనిజాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను ఈ సమావేశం ప్రధానంగా తెలియజేసింది. ఈ సహకారంతో ఉమ్మడి సంస్థలు, దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు, సీమాంతర పెట్టుబడులకు కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

రాగి, లిథియం ఉత్పత్తిలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న చిలీ గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ మైనింగ్ ప్రాజెక్టుల ద్వారా ఈ ఖనిజాలను పొందాలనుకునే భారత కంపెనీలకు మంచి అవకాశాలను అందిస్తుంది. సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, సుస్థిర మైనింగ్‌లో ఉత్తమ పద్ధతులు, ప్రపంచ ఖనిజ సరఫరా గొలుసును బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు.

ఈ సరికొత్త సహకారం భారత్, చిలీ మధ్య ఆర్థిక సంబంధాలను పెంపొందించమే కాకుండా రెండు దేశాల దీర్ఘకాలిక ఇంధన, ఆర్థిక లక్ష్యాలకు మద్దతు ఇచ్చే ధృడమైన, స్థిరమైన మైనింగ్ సరఫరా వ్యవస్థను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వరస్పర వృద్ధి, సాంకేతికత బదిలీ, మైనింగ్ విషయంలో సుస్థిర భవిష్యత్తును పెంపొందించడంలో ఈ రౌండ్ టేబుల్ సమావేశం కీలకమైన పరిణామంగా చెప్పుకోవచ్చు.

చిలీ అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ ఫాంట్‌కు ఢిల్లీలో ప్రధానమంత్రి ఆతిథ్యం



న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:భారత్-చిలీ భాగస్వామ్యంలో మరో కీలక అడుగుకి సంకేతంగా చిలీ అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ ఫాంట్ కు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలో సాదర స్వాగతం పలికారు. లాటిన్ అమెరికాలో భారత్ కు చిలీ కీలక భాగస్వామి అని, అధ్యక్షుడు బోరిక్ కు ఆతిథ్యం ఇవ్వడం సంతోషాన్నిస్తోందని ప్రధాని వ్యాఖ్యానించారు.

ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్యాన్ని గురించి చర్చ ప్రారంభించాలని, ఆర్థిక సంబంధాలను విస్తరించవలసిన అవసరం ఉందని నేతలిరువురూ అభిప్రాయపడ్డారు. ఖనిజ, ఇంధన, అంతరిక్ష, రక్షణ, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో సహకారానికి అనేక అవకాశాలున్నాయని ఇద్దరు నేతలు అంగీకరించారు.

చిలీలో యోగా, ఆయుర్వేదానికి పెరుగుతున్న ఆదరణ రెండు దేశాల మధ్య వరస్పర సాంస్కృతిక వినిమాయానికి గుర్తుగా నిలుస్తోంది, దరిమిలా ఆరోగ్య రంగంలో సన్నిహిత సంబంధాలకు అనేక అవకాశాలున్నాయని తెలుపుతోంది. స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం వంటి అనేక పథకాల ద్వారా ఇరుదేశాల మధ్య నెలకొన్న సాంస్కృతిక, విద్యాపరమైన బంధాలను పటిష్ట పరుచుకోవాలని ఇరుదేశాల నేతలు సమ్మతించారు.

అధ్యక్షుడు గేబ్రియల్ బోరిక్ ఫాంట్ ను ఢిల్లీకి ఆహ్వానించి, ఆతిథ్యాన్నివ్వడం ఆనందాన్నిస్తోంది. లాటిన్ అమెరికాలో చిలీ భారత్ కు కీలక మిత్ర దేశం. నేటి చర్చలు ఇరుదేశాల ద్వైపాక్షిక స్నేహానికి మరింత ఊతమిస్తాయి. ఏఉ జీఎతీతివశ్రీఃనీతీతిఇ'', అని పేర్కొన్నారు.

"చిలీతో గల ఆర్థిక బంధాలను మరింత విస్తరించాలనే ఆలోచనలో ఉన్నాం. ఈ దిశగా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం పై చర్చలు ప్రారంభించాలని శ్రీ బోరిక్ ఫాంట్, నేనూ నిర్ణయించాం. కీలక ఖనిజాలు, ఇంధనం, రక్షణ, అంతరిక్షం, వ్యవసాయ రంగాల్లో సహకారానికి పుష్కలమైన అవకాశాలున్నాయని మేం భావిస్తున్నాం."

"ఆరోగ్య రంగంలో భారత్-చిలీ సన్నిహిత సంబంధాలను పెంపొందించే అనేక అవకాశాలున్నాయి. ఆ దేశంలో యోగాకి, ఆయుర్వేదానికి ఆదరణ పెరగడం హర్షదాయకం. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాముల ద్వారా ఇరుదేశాల సాంస్కృతిక బంధాలను పటిష్ట పరుచుకోవడం ఎంతో ముఖ్యం'' అని ప్రధానమంత్రి పేర్కొన్నారు."

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తో మంత్రి టీజీ భరత్ భేటీ

-పలు రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర మంత్రితో చర్చించిన టి.జి భరత్

-అభివృద్ధి చెందుతున్న ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ గురించి చర్చించిన టి.జి భరత్

అమరావతి, ఏప్రిల్ 3: కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా కర్నూలు నుండి ముంబైకి, కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినపుడు కర్నూలు రాజధానిగా ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ప్రాంతాన్ని రైల్వే పరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని విన్నవించారు.

దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎన్నో పరిశ్రమలు రానున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.

అర్హులైన ప్రతి ఒక్క రేషన్ కార్డు ద్వార సన్నబియ్యం

-తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం

మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్ ఉగాది రోజున సన్న బియ్యం సరఫర కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు కూకట్ పల్లి నియోజకవర్గం లో మూసాపేట్ డివిజన్ రేషన్ షాప్ నెంబర్ 3384030 టి కృష్ణారావు గారి రేషన్ షాప్ లో నియోజకవర్గం మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టి తరపున కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ తన పదవీ కాలంలో పేదలకు నాణ్యమైన బియ్యం అందకుండా చేశారని.బి ఆర్ ఎస్ పాలనలో పిడిఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేయడం ద్వారా రైస్ మిల్లర్లు ధనవంతులయ్యారు అని వారు దానిని కిలోకు రూ.10కి సేకరించి, నాణ్యమైన బియ్యంగా తిరిగి మిల్లింగ్ చేసి, బిఆర్ఎస్ హయాంలో కిలోకు రూ.30కి విక్రయించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆహార భద్రత సంస్థ తరపున రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ఇప్పుడు ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుల కుటుంబాలు చక్కగా వండిన బియ్యాన్ని తినగల గాలి అని ఉద్దేశం తో ఈ సన్న బియ్యం పథకం ప్రారంభించారు అని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడనీ రాష్ట్రంలో మైలురాయని కాంగ్రెస్ ప్రభుత్వం 1982 లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో రేషన్ కార్డు దారులకు కిలో బియ్యం రూ.1.90 అందజేశారు అన్నారు 1983లో ఎన్.టి. రామారావు గారు, 2004 లో వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన కిలోకు రూ.2 బియ్యం పథకం, తరువాత 2014 వరకు రూ.1 బియ్యం పథకం, రాష్ట్రంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కొనసాగించింది అన్నారు. తర్వాత ఏ ప్రభుత్వం చేపట్టని పని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టి అర్హులైన పేదలందరికి సన్న బియ్యం పథకం తో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్నారు అని వారు అన్నారు

ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయ కులు బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, ఎల్లేష్ యాదవ్, తూము కొండల్, కాస నర్సింహా యాదవ్, బి. ప్రభాకర్, మల్లేష్ యాదవ్, జోజమ్మ, నరైంహా చారి, ఎండీ నయూమ్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ (సవరణ) బిల్లును వ్యతిరేకించడానికి ఉమ్మడి వ్యూహం

- ప్రతిపక్ష ఇండియా కూటమి చర్చలు

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పార్లమెంటులో వక్ఫ్ (సవరణ) బిల్లును వ్యతిరేకించడానికి ఉమ్మడి వ్యూహంపై ప్రతిపక్ష ఇండియా కూటమి చర్చలు జరిపింది. ఈ బిల్లును ముందుగా లోక్‌సభలో చర్చకు తీసుకొని ఆమోదించనున్నారు

. వివాదాస్పద బిల్లుపై ఘర్షణ ఆసన్నమైనందున, ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు భవనంలో చర్చించి తమ వ్యూహాన్ని రూపొందించడానికి ఒక సమావేశాన్ని నిర్వహించాయి.

కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్, ఎన్సీపీ నేత సుప్రియా సూలే, టీఎంసీకి చెందిన కల్యాణ్ బెనర్జీ, ఆప్ నుంచి సంజయ్ సింగ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. డీఎంకేకు చెందిన టీఆర్ బాలు, తిరుచ్చి శివ, కనిమొళి, ఆర్‌జేడీకి చెందిన మనోజ్ కుమార్ ఝా, సీపీఐ-ఎం జాన్ బ్రిట్టాస్, సీపీఐకి చెందిన సంతోష్ కుమార్, ఆర్ఎస్‌పీకి చెందిన ఎన్‌కే ప్రేమచంద్రన్, వైకో కూడా సమావేశంలో పాల్గొన్నారు.

మంజీరా రచయితల సంఘం
సాహిత్య సభ
ప్రజ్ఞాన కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు
డా॥ నందిని సిధారెడ్డి కథా సంపుటి
'బందారం కథలు'
ఆవిష్కరణ సభ
ఆహ్వానం : ఎస్. భగవాన్ రెడ్డి గారు (రచయిత)
సభాధ్యక్షత : కె. రంగాచారి గారు (మరసం అధ్యక్షులు)
ముఖ్య అతిథి, పుస్తకావిష్కర్త : కె. శ్రీనివాస్ గారు (ప్రముఖ పత్రికా సంపాదకులు)
ఆత్మీయ అతిథి : దేశపతి శ్రీనివాస్ గారు (MLC, ప్రముఖ గాయకులు)
పుస్తక సమీక్ష : డా॥ వి. శంకర్ గారు (కవి, రచయిత)
ఆత్మీయ సందేశాలు : 1. డా॥ తైదల అంజయ్య గారు (కవి, రచయత)
2. డా॥ పాన్నాల బాలయ్య గారు (కవి, రచయిత)
సమన్వయం : డా॥ సిద్దెంకి యాదగిరి (మరసం ప్రధాన కార్యదర్శి)
వందన సమర్పణ : అలాజీ పూర్ శ్రీనివాస్ (మరసం ఉపాధ్యక్షుడు)
తేది : 08-04-2025, మంగళవారం సా॥ గం॥ 4.30 ని॥లకు
స్థలం : ప్రెస్‌క్లబ్, సిద్దిపేట
అందరూ రండి..!

బీసీ హక్కుల సాధనకై న్యూఢిల్లీ ధర్నా..

– ప్రభుత్వం తనకు అనుకూలంగా మార్చుకునే వైనం

–రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా ముందడుగు వేయకుండానే,రాష్ట్ర గవర్నర్‌తో బీసీ బిల్లులను ఆమోదింపజేసే ప్రయత్నాన్ని సీరియస్‌గా చేయకుండా, రాజకీయ ప్రహసనంగా వ్యవహరించడాన్నిరాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు తప్పు పట్టారు.కేంద్ర ప్రభుత్వం బీసీల విషయమై గణనీయంగా చేసింది ఏమీ లేదు. బీసీలకు అనుకూలంగా వ్యవహరించలేదు.దేశం మొత్తం బీసీలు కులగనను డిమాండ్ చేస్తుంటే కూడా కేంద్రం పట్టించుకోకపోవడం బాధాకరం.అయినా, ఈ సమయంలో కేంద్రంపై విమర్శలు చేయడం సరైనది కాదు. బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చించేందుకు కేంద్రంతో సుహృద్భావం వ్యవహరించి, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయాల్సిన అవసరం ఉంది," అని డా. వకుళాభరణం స్పష్టం చేశారు.ఢిల్లీలో బీసీ సంఘాలు నిర్వహించిన ధర్నా శాంతియుతంగా, నిబద్ధతతో సాగిందని, ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకెళ్లే ధర్మపోరాటంగా అభివర్ణించారు.

బీసీలు చేస్తున్నది ధర్మపోరాటమేనని, ఇది రాష్ట్రంలో బీసీ చైతన్యానికి ప్రతీకగా, రానున్న రోజులలో రాజ్యాధికార సాధనకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.అయితే, ఆ ధర్నాను ఆధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ప్రజాప్రతినిధులురాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.బిల్లులు గవర్నర్ ఆమోదం పొందకముందే ఢిల్లీకి వెళ్లి ధర్నాలు చేయడం వల్ల బీసీలకు న్యాయం జరగదని,ప్రజలను తప్పుదారిలో నడిపించే అవకాశాన్ని ప్రభుత్వానికి ఇవ్వడం సముచితం కాదు అని డా. వకుళాభరణం తెలిపారు.రాష్ట్రంలో కుల గణన చేపట్టడం గొప్ప విషయం.అయితే ఎన్నో సూచనలు చేసినప్పటికీ, పెడచెవినా రాష్ట్ర ప్రభుత్వం తనదైన నిర్లక్ష్య వైఖరిని కొనసాగించడం పట్లమేము వ్యతిరేకం వ్యక్తం చేయకతప్పడం లేదు. జరిగిన పొరపాట్లను సరైన రీతిలో సరిదిద్దే పని చేయలేదు," అన్నారు డా. వకుళాభరణం.56 శాతం జనాభా ఉన్నా? 21 శాతం మాత్రమే రిజర్వేషన్లెలంగాణలో బీసీల జనాభా 56 శాతానికి పైగా ఉన్నా, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ 29 శాతానికి మించదు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రస్తుతం 21 శాతమే రిజర్వేషన్ ఉంది.ఈ అసమానతల నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లులను శాసనసభ, మండలిలో ఏకగ్రీవంగా ఆమోదించినట్టు గుర్తు చేశారు.కుల గణాంకాల ఆధారంగా తీసుకొచ్చిన ఈ బిల్లులు శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు.గవర్నర్ ఆమోదం తర్వాతే కేంద్రం చర్యలుతమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చినట్టు,తెలంగాణ బిల్లును కూడా కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటే గవర్నర్ ఆమోదం అనంతరం చట్టం అమల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.గవర్నర్ ఆమోదం లేకుండానే కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం రాజ్యాంగ వ్యవస్థకు విరుద్ధమని హెచ్చరించారు.ప్రభుత్వ నిర్లక్ష్యం ఆందోళనకరంబిల్లులు తెచ్చినప్పటికీ, వాటి అమలుకు అవసరమైన ప్రక్రియలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.గవర్నర్ ఆమోదం కోసం అధికారిక కృషి లేకుండా, ప్రత్యక్ష న్యాయ చట్ట ప్రక్రియలు చేపట్టకుండా,ప్రజల్లో కేంద్రంపై వ్యతిరేకత సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం నిర్వీర్యతకు దారితీస్తుందని హెచ్చరించారు.బీసీ హక్కులను నిర్వీర్యంగా మారకుండా రక్షించాలంటే ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గాన్ని అనుసరించాలని డా. వకుళాభరణం అన్నారు.

చివరగా"42 శాతం రిజర్వేషన్ సామాజిక న్యాయం సాధనలో కీలకమైన అడుగు.దీనిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సమంజసం కాదు. గవర్నర్ ఆమోదం వచ్చిన తర్వాతే కేంద్రంతో చర్చలు జరిపి, పార్లమెంట్ ద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చే ప్రక్రియను ప్రారంభించాలి.ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రామాణిక గణాంకాలు, న్యాయపరమైన నివేదికలు, విధివిధానాలు సిద్ధం చేయాలి.పార్లమెంట్ రెండు సభల్లో ఆమోదం పొందే ప్రక్రియను తేలికగా తీసుకోవడం అనవసరం.

రాజకీయ ప్రచారాలతో కాదు, చట్టపరమైన ధోరణితో, కేంద్రంతో సుహృద్భావంతో ముందు కు సాగాలి.లేకపోతే బీసీలకు అన్యాయం జరగే ప్రమాదం లేకపోలేదు," అని డా. వకుళాభరణం హెచ్చరించారు.

నెల్లూరు జిల్లాలో దొంగలు బీభత్సం

–సిగ్నల్‌లో సాంకేతిక సమస్య సృష్టించి బెంగళూరు ఎక్స్‌ప్రెస్, చండీగఢ్ ఎక్స్‌ప్రెస్‌లను ఆపి దోచుకున్న దొంగలు

నెల్లూరు ఏప్రిల్ 3(ఎక్స్ ప్రెస్ న్యూస్); మంగళవారం అర్ధరాత్రి సమయంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. సాంకేతిక సమస్య సృష్టించి మరీ.. అల్లూరు రోడ్డు–పడుగుపాడు స్టేషన్ల మధ్య ప్రయాణికులను దోచుకున్నారు. సిగ్నల్‌లో సాంకేతిక సమస్య సృష్టించి బెంగళూరు ఎక్స్‌ప్రెస్, చండీగఢ్ ఎక్స్‌ప్రెస్‌లను ఆపిన దొంగలు ఇష్టారాజ్యంగా దోపిడికి పాల్పడ్డారు. బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్–4, ఎస్–5, భోగీల్లో మహిళల మెడలోని బంగారం దోచుకెళ్లిన దొంగలు, పడుగుపాడు వద్ద మరికొందరి నుంచి బంగారం దోచుకున్నారు.ఒక చండీగఢ్ ఎక్స్‌ప్రెస్‌లో ఎస్–2, ఎస్–3, ఎస్–5 భోగీలలో నగలతో పాటు బ్యాగ్‌లను కూడా అపహరించుకుపోయారు. ఆర్‌పిఎఫ్, జిఆర్పి బృందాలు నిర్లక్ష్యం వల్లే ఈ దోపిడి జరిగిందని ప్రయాణికులు మండిపడుతున్నారు. అల్లూరు స్టేషన్‌లో సిసిటివి ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక పోలీసులు కూడా ఈ ఘటనపై విచారణ చేపట్టారు.

జెసిబి పాలన పోయింది ..పట్టాలిచ్చే పాలన వచ్చింది - నారా లోకేష్

అమరావతి, ఏప్రిల్ 3: రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నేడు మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో పేదల దశాబ్దాల కల నెరవేరింది. పేదలకు పట్టాభిషేకం ప్రారంభమైంది. మొదటి విడత లో శాశ్వత హక్కు కల్పిస్తూ 3 వేల ఇళ్ల పట్టాలు అందిస్తున్నాను. ఉండవల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మొదటి పట్టా అందజేసాను. రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి అనే దంపతులు ఇద్దరు బిడ్డలతో ఉండవల్లిలో నివాసం ఉంటున్నారు. ఏళ్ల క్రితం ఉండవల్లి అమరారెడ్డి నగర్ లోని కొండ పోరంబోకు స్థలంలో వారు చిన్న ఇల్లు నిర్మించుకుని ఉంటున్నారు. రజక కులానికి చెందిన గోవిందు డ్రైవర్ గా పనిచేస్తుండగా, భార్య సీతామహాలక్ష్మి బట్టలు ఉతకడం, ఇస్త్రీ పనిచేసి బిడ్డలను పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తాము ఉంటున్న స్థలానికి పట్టా ఇప్పించాలని గతంలో వారు ఎందరో ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి 10 నెలల్లోనే దశాబ్దాల సమస్యను పరిష్కరించాం. ఇచ్చిన హామీ మేరకు నేరుగా వారి ఇంటికి వెళ్లి బట్టలు పెట్టి మరీ శాశ్వత ఇంటి పట్టాను అందజేసాను. పట్టా అందుకున్న కుటుంబ సభ్యుల కళ్లలో ఆనందం మాటల్లో వివరించలేను అని అన్నారు..

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర ? రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామనారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు.

అందులో వైసీపీ ఆరితేరింది

రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముంది మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండె పోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందన్నారు.

రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇవ్వటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటుంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు.

వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ

–వక్ఫ్ బిల్లుకు మెజారిటీ వర్గాల మద్దతు ఉంది

–వక్ఫ్ ఉన్నది పేద ముస్లింల కోసమని.. దొంగల కోసం కాదు

–వక్ఫ్ ఆస్తులను అడ్డుపెట్టుకొని కొందరు వందల కోట్లు సంపాదిస్తున్నారు

–వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేసేది కాదు

–వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధమే: అమిత్ షా

న్యూఢిల్లీ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: వక్ఫ్ బిల్లుకు మెజారిటీ వర్గాల మద్దతు ఉందని.. వక్ఫ్ బిల్ల అంశంపై విపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. వక్ఫ్ బిల్లుపై మైనార్టీల్లో అపోహలు సృష్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ బిల్లు అతిపెద్ద సంస్కరణ అని ఆయన పేర్కొన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగబద్ధమే అని చెప్పారు. కొన్ని పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయని దుయ్యబట్టారు.తెలంగాణ, హరియాణా, యూపి వంటి అనేక రాష్ట్రాల్లో వక్ఫ్ భూములపై కేసులు ఉన్నాయని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను ప్రార్థన, ధార్మిక కార్యక్రమాలకు వినియోగిస్తే.. ఎలాంటి ఇబ్బంది లేదు కానీ.. అక్రమాలకు ఉపయోగిస్తేనే.. చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తులను అడ్డుపెట్టుకొని కొందరు వందల కోట్లు సంపాదిస్తున్నారని అన్నారు. వక్ఫ్ ఉన్నది పేద ముస్లింల కోసమని.. దొంగల కోసం కాదని పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు ముస్లింలకు మేలు చేసేదే తప్ప కీడు చేసేది కాదని అన్నారు. ఈ బిల్లులో ముస్లిమేతరులకు చోటు లేదని.. వక్ఫ్ ఆస్తుల సక్రమ వినియోగానికి తోడ్పడుతుందని.. వక్ఫ్‌లో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తుందని స్పష్టం చేశారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి హెచ్ సియూ భూ వివాదం

న్యూ డిల్లీ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(ఈఅజ)కు సంబంధించిన భూ వివాదం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. వర్సిటి విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపద్యం లో హెచ్ సియూలో నెలకొన్న భూ వివాదాన్ని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దృష్టికి తీసుకెళ్లారు.బుధవారం ఈఅజ విద్యార్థులు, బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులతోపాటు బీఆర్ఎస్ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఐ. ఖీ సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఢిల్లీ వెళ్లి.. కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిశారు. హెచ్ సియూకు సంబంధించిన భూమి వ్యవహారం, విద్యార్థులపై లాఠీ చార్జీపై ఆయనకు ఫిర్యాదు చేశారు. ఆ భూముల వద్ద భారీగా పోలీసులు మోహరించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ వివాదానికి సంబంధించిన వీడియో లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.మరోవైపు, విద్యార్థులకు బిఆర్ఎస్ నేతలు అండగా నిలుస్తున్నారు.

విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉంది

–రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చింది :మంత్రి నారా లోకేష్

అమరావతి ఏప్రిల్ 3 ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఎంటిఎంసిలో ఉన్న మిగిలిన గ్రామాలు, తాడేపల్లి, మంగళగిరి పట్టణాల్లో సిఆర్ డిఏ పరిధి కింద పనులు పూర్తి చేస్తామని ఎపిమంత్రి నారా లోకేష్ తెలిపారు. భూగర్భ డ్రెయినేజీ తాగునీరు, అండర్ గ్రౌండ్ విద్యుత్ అమరాతి మాస్టర్ ప్లాన్ కింద జరుగుతుందని అన్నారు. మంగళ గిరి నియోజక వర్గం ఉండవల్లిలో నారా లోకేష్ మాట్లాడారు.. దుగ్గిరాలకు వచ్చేసరికి ఆర్ డబ్ల్యూఎస్ కింద పనులు పూర్తవుతాయని తెలియజేశారు. అంతిమంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యమని వెల్లడించారు. రెండున్నర దశాబ్దాల కలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు.విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉందని ఎద్దేవా చేశారు. మంగళ గిరి నియోజక వర్గం ఉండవల్లిలో ' మన ఇల్లు– మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. గోవిందు, సీతామహాలక్షి దంపతులకు తొలి శాశ్వత ఇంటి పట్టా నారా లోకేష్ అందజేశారు. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపించారు. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేల మందికి శాశ్వత పట్టాలు అందజేశామన్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసేలా నారా లోకేష్ ప్రణాళికలు చేపట్టారు.

డిప్యూటీ సిఎం పవన్ తో నాగబాబు భేటీ..

అమరావతి, ఏప్రిల్ 3: జనసేన ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించిన నటుడు నాగబాబు నేడు జనసేన అధినేత,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తో నేడు భేటీ అయ్యారు.. విజయవాడలోని డిప్యూటీ సిఎం నివాసానికి వెళ్లిన నాగబాబు సోదరుడు పవన్ కు పుష్ప గుచ్చాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబుకు జనసేనాని శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత ఇద్దరూ కాసేపు వివిధ అంశాలపై చర్చించుకున్నారు..

కాగా, ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాగాబాబు హైదరాబాద్ లోని తన అన్నయ్య చిరంజీవి నివాసానికి వచ్చారు.. అన్నయ్య , వదినకు నమస్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు..

లక్ష గారెలు సమర్పయామి.. కోడూరులో గంగానమ్మకు వినూత్న పూజలు

–ప్రతి ఇంటి నుంచి 54గారెల సమర్పణ

–హోరుగా.. జోరుగా గంగానమ్మ జాతర

అమరావతి, ఏప్రిల్ 3:కృష్ణా జిల్లా కోడూరులో గత నాలుగు రోజులుగా శ్రీ గంగానమ్మ తల్లి 50వ జాతర మహోత్సవాలు ఘనంగా

జరుగుతున్న తరుణంలో.. గురువారం గంగానమ్మ తల్లికి లక్ష గారెల నైవేద్య సమర్పణకు మహిళా మాతలు బారులు తీరారు. ప్రతి ఇల్లాలు తన ఇంటిలో స్వయంగా వండివార్చిన 54 గారెలు కానీ, 108 గారెలు చొప్పున నైవేద్యం సమర్పిస్తే పసిడి పంటలతో, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ప్రజలు సుఖశాంతులతో ఉంటారని, గ్రామాలు బాగుంటాయని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి లక్ష గారెలను సమర్పించారు.

ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు చేపట్టిన కార్యక్రమానికి మహిళల నుండి అనూహ్య స్పందన లభించింది. భారీ సంఖ్యలో మహిళా భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. అనంతరం దేవస్థానం వద్ద పదివేల మంది భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నెల 31న గంగమ్మ తల్లి ప్రధాన జాతర మహోత్సవం నిర్వహించగా, వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. ఈనెల 1వ తేదీన అమ్మవారికి పాలపొంగళ్లు సమర్పించారు. కొనుగోలు చేసిన కొత్త గిన్నెల్లో పాల పొంగలి తయారు చేసి గంగానమ్మ తల్లికి నైవేద్యాన్ని సమర్పించారు. కోడూరు గ్రామంలో వినూత్న రీతిలో గంగానమ్మ జాతర హోరెత్తుతోంది.

అప్పుడు స్పందించారు.. ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు పవన్: ప్రకాశ్ రాజ్

అమరావతి ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ పై నటుడు ప్రకాశ్ రాజ్ విరుచుకుపడ్డాడు. ఓ ఇంటర్వ్యూలో తాజా రాజకీయాలు, జాతీయ అవార్డుల గురించి ఆయన స్పందించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయాల్లో అడుగుపెట్టినప్పుడు ప్రజా సమస్యల గురించి మాట్లాడే వారని, అధికారంలోకి వచ్చిన తరువాత వాటి గురించి అంతగా పట్టించుకోవడంలేదని చురకలంటించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించకుండా సమయం ఎందుకు వృథా చేస్తున్నారని దుయ్యబట్టారు. సనాతన ధర్మానికి తాను ఎప్పుడు వ్యతిరేకంగా లేను అని, తిరుమల లడ్డూ అనేది చాలా సున్నితమైన అంశమని పేర్కొన్నారు. భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం కావడంతో చాలా జాగ్రత్త మాట్లాడాలని, రకరకాలుగా మాట్లాడుకోవడానికి సినిమా కాదు అని చురకలంటించారు. లడ్డూ తయారీలో నిజంగా కల్తీ జరిగితే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో తిరుపతి లడ్డూ విషయంలో ప్రకాశ్ రాజ్ ట్విట్‌పై పవన్ కల్యాణ్ స్పందించిన విషయం తెలిసిందే.

1100 అంతర్జాతీయ పోటీదారులు సహా 85,000 దాటిన వేవ్స్ 'క్రియేట్ ఇన్ ఇండియా' పోటీ దరఖాస్తులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:ఈ ఏడాది మే

డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఎపి కేబినేట్ ఆమోద ముద్ర

-అమరాతి నిర్మాణం, మోదీ పర్యటనపై కేబినేట్ లో చర్చ

-పలు కీలక నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన చంద్రబాబు కేబినేట్ఎ

-పి అక్రిడేషన్ 2025 బిల్లుకు ఆమోదముద్ర

అమరావతి, ఏప్రిల్ 3: ఏపీ ఫైబర్‌నెట్ నుంచి ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌ను డీమెర్జ్ చేస్తూ ఎపి కేబినేట్ నిర్ణయం తీసుకుంది.. ఈ నిర్ణయంతో ఏపీడీసీ (ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్)ను ఏపీఎస్ఎఫ్ఎల్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్) నుంచి సపరేట్ చేసి.. స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేయనున్యనారు. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది. నేడు వెలగపూడిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్షతన కేబినేట్ బేటి జరిగింది.. ఈ భేటిలో మొత్తం 23 అంశాలపై మంత్రులు చర్చించారు. ప్రధానంగా రాజధాని అమరావతి నిర్మాణం, అమరావతితో పాటు పలు కీలక అంశాలపైనా ఈ మీటింగ్‌లో చర్చించారు. రాజధాని నిర్మాణంలో సింగపూర్ భాగస్వామ్యం, అమరావతి పునర్‌నిర్మాణ పనులు, ప్రధాని మోదీ పర్యటనపై చర్చ సాగింది..

ఇక మంత్రి వర్గం ఆమోదించిన అంశాలు

-అనకాపల్లి జిల్లాలోని డీఎలపురం వద్ద క్యాపిటివ్ పోర్టు ఏర్పాటుకు ఆమోదం.

-త్రీ స్టార్, ఆ పైబడిన హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజుల కుదింపునకు ఆమోదం.

బార్ లైసెన్స్ ల ఫీజును రూ.25 లక్షలకు కుదిస్తూ ఆమోదం.

-యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్‌కు ఆమోదం.

-రూ.710కోట్ల హడ్కో రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు ఆమోదం.

-ఏపీ మీడియా అక్రిడేషన్ నిబంధనలు-2025కి ఆమోదం.

-నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రతిపాదనకు ఆమోదం.

-జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పన.

ఇద్దరి మహిళలు ప్రాణం తీసిన పిడుగు ..

అమరావతి, ఏప్రిల్ 3:నాగర్ కర్నూల్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. పదర మండలం కోడోని పల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. పొలంలో కూలీ పనులకు వెళ్లిన సమయంలో పిడుగులతో కూడిన భారీ వర్షం పడింది. పిడుగుపాటుకు పొలంలో పనిచేస్తున్న ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను సుంకరి సైదమ్మ (35), ఈదమ్మ (55) గా పోలీసులు గుర్తించారు. మరో మహిళ సుంకరి లక్ష్మమ్మకు తీవ్రగాయాలు కాగా.. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

.రెండు తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు కనిపించింది. కొన్ని జిల్లాల్లో ఎండలు దంచికొడుతుంటే.. మరికొన్ని జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ లో మండుతున్న ఎండల నుంచి ఉపశమనం లభించింది. అకస్మాత్తుగా మధ్యాహ్నం వేళ వాతావరణం మారి.. చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రాష్ట్రంలో పలు చోట్ల 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి.

మరో నాలుగు రోజులు వర్షాలు

నేటి నుంచి నాలుగు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తెలంగాణలో కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, మరి కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా జారీ చేసింది. 2 నుంచి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఛత్తీస్ గఢ్, నైరుతి మధ్యప్రదేశ్ ప్రాంతాలలో సముద్ర మట్టానికి 1.5 కి.మీల ఎత్తులో చక్రవాత ఆవర్తనం కొనసాగుతోంది. మధ్య మహారాష్ట్ర నుంచి కొమరిన్ ప్రాంతం వరకు కొనసాగిన ఉత్తర దక్షిణ ద్రోణి ఈ రోజు బలహీనపడింది. ఈ కారణంతోనే తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నేటి నుంచి 4 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు వివరించారు. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వడగళ్లతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు.

ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

ఆరు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజమాబాద్ కామారెడ్డి జిల్లాలో ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపుల తో కూడి వర్షం పడే అవకాశం ఉందని అధికారులు చెప్పారు.

వేవ్స్ క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఉన్న రెండు ప్రతిష్ఠాత్మక పోటీలు..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:వేవ్స్ క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఉన్న రెండు ప్రతిష్ఠాత్మక పోటీలు.., 'వేవ్స్ కామిక్స్ క్రియేటర్ చాంపియన్‌షిప్', 'వేవ్స్ అవార్డ్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'ల తుది పోటీకి చేరుకొన్నవారి (ఫైనలిస్టుల) పేర్లను కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖ ప్రకటించింది. దీనిలో ఈ మంత్రిత్వ శాఖకు ఇండియన్ కామిక్స్ అసోసియేషన్ (ఐసీఏ)తోపాటు ఏఎన్ ఐఎఫ్ ఏ ఇండియా సహకరించాయి.

ఈ పోటీలు ఒక్క మన దేశం నుంచే కాకుండా అంతర్జాతీయ దృష్టిని సైతం ఆకర్షించాయి. కంటెంట్‌ను సృజించడం, మేధోసంపత్తి, సాంకేతిక నవకల్పనలకు ఒక ప్రపంచ కూడలిగా భారత్ కనబరుస్తున్న సామర్థ్యాన్ని ఈ పరిణామం ప్రధానంగా చాటిచెబుతోంది. విజేతలను ముంబయిలో ఈ సంవత్సరం మే నెల 1 నుంచి 4 వ తేదీ మధ్య జరగనున్న ప్రపంచ శ్రవణ, దృశ్య, వినోద ప్రధాన శిఖరాగ్ర సదస్సు (వేవ్స్ 2025)లో ప్రకటించనున్నారు.

'వేవ్స్' (చింఐఖా) ఒక ముఖ్య కార్యక్రమమని, ఇది వృత్తినిపుణులైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు, నూతన ఆవిష్కర్తలకు వినోద రంగంతో ముడిపడడానికి, సహకారాన్ని అందించడానికి, నవకల్పనను ఆవిష్కరించడానికి, తమ వంతు తోడ్పాటును ఇవ్వడానికి ఒక ప్రపంచ స్థాయి వేదికను అందిస్తుందని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) భోపాల్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ శ్రీ ప్రశాంత్ పథ్‌రాబే అన్నారు.

వేవ్స్ కామిక్స్ క్రియేటర్ చాంపియన్‌షిప్‌తోపాటు వేవ్స్ ఎక్స్‌లెన్స్ పురస్కారాలకు ఫైనలిస్టుల ప్రకటన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న పీఐబీ భోపాల్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ అధ్యక్షుడు శ్రీ ప్రశాంత్ పథ్‌రాబే.

వేవ్స్ కామిక్స్ క్రియేటర్ చాంపియన్‌షిప్:

ఇండియన్ కామిక్స్ అసోసియేషన్ (ఐసీఏ) తుది దశకు 10 జట్లను ఎంపిక చేసిందని ఐసీఏ అధ్యక్షుడు శ్రీ అజితేశ్ శర్మ తెలిపారు. తుది దశకు అభ్యర్థుల ఎంపికలో వారి సృజనాత్మక కథ, కళాత్మక నైపుణ్యాలు, మొత్తంమీద కలిగించిన ప్రభావం.. వీటిని ప్రాతిపదికలుగా తీసుకున్నారు.

వేవ్స్ కామిక్స్ క్రియేటర్ చాంపియన్‌షిప్‌తోపాటు వేవ్స్ ఎక్స్‌లెన్స్ పురస్కారాలకు ఫైనలిస్టుల ప్రకటన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఇండియన్ కామిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ అజితేశ్ శర్మ.

పోటీకి వచ్చిన ఎంట్రీలను పరిశీలించి ఎంపిక చేయడానికి వేసిన అయిదుగురు సభ్యులతో కూడిన ఒక న్యాయనిర్ణేతల మండలిలో ప్రముఖ హాస్య కళాకారుడు, చిత్రకారుడు దిలీప్ కదమ్, ప్రసిద్ధ కామిక్ నిర్మాత, ప్రాణ్ కుమార్ శర్మ కుమారుడు నిఖిల్ ప్రాణ్, వెబ్ మాంగా ద బీస్ట్ లీజన్ నిర్మాత జాబిల్ హోమవీర్, అమర్ చిత్ర కథ అధ్యక్షురాలు, ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) ప్రీతి వ్యాస్ ఉన్నారు. ఈ న్యాయనిర్ణేతల మండలి ఇక సెమీఫైనలిస్టుల ఎంట్రీలను మదింపు చేసి విజేతలను ఎంపిక చేస్తుంది. ఎంపిక చేసిన పది మంది ఫైనలిస్టులు తరువాత ఈ ఏడాది మే నెల 1 నుంచి 4 మధ్య కాలంలో ముంబయిలో జరిగే వేవ్స్ లో పోటీపడతారు. తుది పోటీ ముంబయిలో 'వేవ్స్ 2025'లో ఉంటుంది. అక్కడ భారతీయ కామిక్స్ రంగంలోని అత్యుత్తమ ప్రతిభావంతులను అంతర్జాతీయ వేదికపై గుర్తించనున్నారు.

వేవ్స్ ఎక్స్‌లెన్స్ పురస్కారాలను ప్రకటించిన ఏఎస్ఐఎఫ్ఏ

క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజులో భాగంగా ఏఎస్ఐఎఫ్ఏ (అసోసియేషన్ ఇంటర్నేషనల్ డు ఫిల్మ్ డీ'యానిమేషన్) ఇండియా ఏర్పాటు చేసిన 'వేవ్స్ అవార్డ్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'కు భారత్‌లోని 28 రాష్ట్రాలతోపాటు 13 దేశాల నుంచి 1,331 ఎంట్రీలు అందాయి.

మొదటి 26 నామినేషన్లను పొందిన షోరీల్స్, షార్ట్స్‌లో మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్, చండీగఢ్, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, హర్యానా, గుజరాత్, న్యూ ఢిల్లీలకు చెందిన విద్యార్థులు రూపొందించినవి ఉన్నాయి.

ప్రసార మాధ్యమాలు, వినోదం (ఎం అండ్ ఈ) రంగంలో ఒక ముఖ్య కార్యక్రమం అయిన మొట్టమొదటి ప్రపంచ శ్రవణ, దృశ్య, వినోద శిఖరాగ్ర సదస్సు('వేవ్స్')ను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మే నెల 1 నుంచి 4 తేదీల మధ్య కాలంలో మహారాష్ట్రలోని ముంబయిలో నిర్వహించనుంది.

మీరు పరిశ్రమలో పనిచేస్తున్న వృత్తినిపుణుడు లేక వృత్తినిపుణురాలు గాని, లేదా ఆవిష్కర్త గాని అయితే, ఎం అండ్ ఈ రంగంతో మీరు జతపడి, మీ సహకారాన్ని అందించడానికి, మీ నవకల్పనను ఆవిష్కరించడానికి, ఎం అండ్ ఈ రంగానికి మీ వంతు తోడ్పాటును అందించడానికి మీకు ఒక ప్రపంచ స్థాయి వేదికను ఈ శిఖరాగ్ర సదస్సు అందుబాటులోకి తీసుకువస్తోంది.

భారత్ సృజనాత్మక శక్తిని ఇంతలంతలు చేస్తూ కంటెంట్ క్రియేషన్, మేధాసంపత్తి, సాంకేతిక నవకల్పనలకు ఒక కూడలిగా ఇండియాకున్న స్థానాన్ని బలపరచడానికి 'వేవ్స్' సన్నద్ధమవుతోంది. ఈ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రసారం, ముద్రణ మాధ్యమాలు, టెలివిజన్, రేడియో, చలనచిత్రాలు, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, శబ్దం..సంగీతం, ప్రకటనల రంగం, డిజిటల్ మాధ్యమాలు, సామాజిక మాధ్యమ వేదికలు, జనరేటివ్ ఏఐ, ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్), వర్చువల్ రియాలిటీ (వీఆర్)లతోపాటు ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఎక్స్ఆర్).. ఈ పరిశ్రమలపైన, రంగాలపైన ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ పాటను విడుదల చేసిన కెసిఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 3:బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి - గులాబీల జెండ పట్టి బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు.

నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు.

కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

లాభదాయక మామిడి పంటను రైతులు సాగు చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, ఏప్రిల్ 03 (నేటినిజం ప్రతినిధి) : పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్, కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బోరైహిత మామిడి పంటలను పరిశీలించారు. మామిడి తోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎమైనా ఉందా, మామిడి పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి పంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడి కి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకన్నారు. మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరంగా అందించాల్సిన తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నారు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివరాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు లాభదాయక పంటలపై ఆసక్తి చూపాలన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రైతులు స్వదినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, ఏడీఏ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఎ సక్రు, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ ఉషా, జగదీశ్వర్, సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం సంచుల్లో దొడ్డు బియ్యం.. అవాక్కైనా లబ్ధిదారులు

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం ఆదిలోనే అభాసుపాలైంది. రేషన్ షాపులో సన్న బియ్యం సంచిలో దొడ్డు బియ్యం ప్రత్యక్షం కావడం రేషన్ లబ్ధిదారులను ఆశ్చర్యానికి గురిచేసింది.

నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్ 2లో మొదటిరోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేస్తుండగా సన్న బియ్యం సంచిలో దొడ్డు బియ్యం రావడంతో అవి లబ్ధిదారుడు చిమ్ముల రవీందర్ రెడ్డి సంచిలో పోయగా అతను అభ్యంతరం వ్యక్తం చేస్తూ తిరిగి సన్న బియ్యం పోయించుకొని వెళ్ళాడు. దీంతో రేషన్ డీలర్ శ్రీనివాస్ దొడ్డు బియ్యం సంచిని పక్కకు పెట్టి అధికారులకు సమాచారం అందజేశారు.

దొడ్డు బియ్యం ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ అధికారులు తిరిగి సన్న బియ్యం సంచిలో దొడ్డు బియ్యం పంపితే ఎలా పంపిణీ చేయాలంటూ రేషన్ డీలర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా జరిగితే లబ్ధిదారులచే తమకు చాలా ఇబ్బంది ఉంటుందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్లు, లబ్ధిదారులు కోరుతున్నారు.

కొత్త జంటకు జగన్ ఆశీర్వాదం

కర్నూలు, ఏప్రిల్ 3: కర్నూలులో కోడుమూరు వైఎస్సార్‌సీపీ నేత, కుడా మాజీ ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ హాజరయ్యారు. స్థానిక జీఆర్‌సీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు శ్రేయ, వివేకానంద విరూపాక్షలకు వైయస్ జగన్ వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జగన్ ను పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి, ఇతరులున్నారు.

భారత పురోగతి మేకిన్ ఇండియా ద్వారా మౌలిక వసతుల బలోపేతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:దేశంలో మౌలిక సదుపాయాల రంగంలో పెనుమార్పులు జరుగుతున్నాయి. మేకిన్ ఇండియా కార్యక్రమం అభివృద్ధి, వికాసాలకు చోదకంగా నిలుస్తోంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఆర్థిక పురోగతికి వెన్నెముక వంటివని గుర్తించిన ప్రభుత్వం.. వరుసగా విప్లవాత్మకమైన కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా రవాణా, తత్సంబంధిత మౌలిక సదుపాయాలను, పట్టణాల్లో సౌకర్యాలను బలోపేతం చేసింది. భారతమాల పరియోజన కింద.. ఎక్స్ ప్రెస్ రహదారులు, ఆర్థిక కారిడార్‌ల ద్వారా రోడ్డు రవాణా సదుపాయాలను పెంచుతుండగా.. నౌకాశ్రయ ఆధారిత అభివృద్ధిలో సాగరమాల కార్యక్రమం విప్లవాత్మకమైన మార్పులు తెస్తోంది. ఆధునిక సౌకర్యాలు, డిజిటల్ ఏకీకరణ ద్వారా 'స్మార్ట్ సిటీస్ మిషన్' పట్టణ కేంద్రాల రూపురేఖలను మార్చేస్తోంది. మరోవైపు వస్తువులు, ప్రజల రవాణాలో అంతరాయాలు కలగకుండా ఉండేందుకు 'పీఎం గతిశక్తి' ద్వారా ప్రభుత్వం అన్ని రవాణా వ్యవస్థలను ఏకీకృతం చేసి క్రమబద్ధీకరిస్తోంది. మరింత సమర్థమైన, పరస్పర అనుసంధాన, దృఢతరమైన భారత్ కు ఈ కార్యక్రమాలు పునాది వేస్తున్నాయి.

ఇంజినీరింగ్ నైపుణ్యాలను, ఆ దిశగా నిబద్ధతను చాటేలా భారత్ సాధించిన ఘన విజయాలను బట్టి ఈ ఆశయం ఎంత ఉన్నతమైనదో స్పష్టమవుతోంది. ప్రపంచంలో అత్యంత పొడవైన హైవే సొరంగ మార్గమైన అటల్ సొరంగ మార్గం, ప్రపంచంలో అతి ఎత్తైన రైల్వే బ్రిడ్జి అయిన చీనాబ్ బ్రిడ్జి వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు దేశ సామర్థ్యానికి నిదర్శనాలు. మరోవైపు ప్రపంచంలో అతి ఎత్తైన 'ఐక్యతా విగ్రహం', ఆసియాలోనే అతి పొడవైన 'జోజిలా టన్నెల్' మొదలైనవి సవాళ్లను అధిగమిస్తూ సృజనాత్మకతను చాటడంలో భారత అంకితభావాన్ని చాటుతున్నాయి. ఇవేకాకుండా ప్రత్యేక సరకు రవాణా కారిడార్ల విస్తరణ, ఆధునిక విమానాశ్రయాలు, పునరుత్పాదక ఇంధన గ్రిడ్ లు... సవాళ్లను అధిగమించి భవిష్యత్ సన్నద్ధంగా ఉండేలా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో దేశ అంకిత భావాన్ని పునరుద్ఘాటిస్తున్నాయి. మౌలిక సదుపాయాల వృద్ధిని పారిశ్రామిక విస్తరణతో అనుసంధానం చేయడం ద్వారా.. 'మేకిన్ ఇండియా' కార్యక్రమం భౌతికంగా అన్ని రంగాల రూపురేఖలను మార్చడమే కాదు.. పెట్టుబడులు, ఉపాధి, ఆవిష్కరణల్లో కొత్త అవకాశాలను అందిస్తోంది.

వేగవంతమైన భారత ఆర్థిక పురోగతికి వ్యూహాత్మక మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు చోదకంగా నిలుస్తున్నాయి. దేశీయ తయారీ, పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడంలో మేకిన్ ఇండియా కీలకపాత్ర పోషిస్తోంది. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం (ఎన్ఐసీడీపీ) ప్రపంచ స్థాయి తయారీ కేంద్రాలను నెలకొల్పుతుండగా.. 'పీఎం గతి శక్తి'తో డేటా ఆధారిత ప్రణాళిక ద్వారా అన్ని రకాల రవాణా వ్యవస్థలను ఏకీకృతం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు రవాణా మౌలిక సదుపాయాల్లో అంతరాయాలను తొలగించడంతోపాటు పోటీతత్వాన్ని పెంపొందిస్తున్నాయి. తద్వారా భారత్ ను అంతర్జాతీయ ఆర్థిక శక్తిగా నిలుపుతున్నాయి.

జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం (ఎన్ఐసీడీపీ)

ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, దేశవ్యాప్తంగా ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణను ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన విప్లవాత్మక కార్యక్రమం ఎన్ఐసీడీపీ. వివిధ రవాణా వ్యవస్థల ఏకీకరణ (మల్టీ మోడల్ కనెక్టివిటీ)తో ఆధునిక సాంకేతికతలను అనుసంధానం చేయడం ద్వారా.. ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాలకు ఊతమిస్తూ అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడగల తయారీ కేంద్రాలను నెలకొల్పడం ఈ కార్యక్రమ లక్ష్యం. ప్రణాళికల రూపకల్పన, వాటి అమలులో సమర్థత కోసం ఈ పారిశ్రామిక కారిడార్లను రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి చేస్తున్నారు.

2024 ఆగస్టులో ఎన్ఐసీడీపీ కింద 10 రాష్ట్రాల్లో రూ.28,602 కోట్ల పెట్టుబడితో 12 కొత్త పారిశ్రామిక ప్రాంతాల ఏర్పాటును ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించింది.

ఆరు ప్రధాన కారిడార్ల వెంబడి ఈ పారిశ్రామిక కూడళ్లను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించారు. ఇవి దేశంలో తయారీకి మరింత అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంతోపాటు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగల సమర్థతను పెంచుతాయి.

పీఎం గతి శక్తి - రవాణా వ్యవస్థల ఏకీకరణ కోసం బృహత్ప్రణాళికను 2021లో ప్రారంభించారు. తయారీ, ఆర్థిక వృద్ధికి చేయూతనివ్వడం ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించి 'మేకిన్ ఇండియా' లక్ష్యాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుంది.

ఈ డిజిటల్ వేదిక రైల్వేలు, రోడ్డు మార్గాలు సహా 16 మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందిస్తుంది. దానితోపాటు జియోస్పేషియల్ చిత్రణ, డేటా ఆధారిత నిర్ణయాలతో రవాణా సంబంధిత మౌలిక సదుపాయాలను మరింత సమర్థంగా తీర్చిదిద్ది, ప్రాజెక్టుల్లో జాప్యాన్ని తగ్గిస్తుంది. ఇది రవాణా వ్యవస్థలను క్రమబద్ధీకరించడం ద్వారా పారిశ్రామిక కారిడార్లను బలోపేతం చేస్తుంది, సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దుతుంది, కీలక రంగాలలో పెట్టుబడులను ఆకర్షిస్తుంది. రూ.500 కోట్లు దాటిన అన్ని ప్రాజెక్టులను నెట్‌వర్క్ ప్రణాళికా బృందం (ఎన్పీజీ) మదింపు చేయడం ద్వారా సజావుగా అమలయ్యేలా చూస్తుంది.

ఈ ఏడాది మార్చి 13 నాటికి.. ఈ కార్యక్రమం కింద రూ.6.38 లక్షల కోట్ల పెట్టుబడితో దాదాపు 13,500 కిలోమీటర్ల మేర 115 జాతీయ రహదారులు, రోడ్డు ప్రాజెక్టులను మదింపు చేశారు. మరింత సమర్థంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇది దోహదపడుతుంది.

దేశంలో రహదారి, సముద్ర మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం 'మేకిన్ ఇండియా' లక్ష్యాల్లో ప్రధానమైనది. అది పరిశ్రమల కోసం అంతరాయం లేకుండా అనుసంధానాన్ని కల్పించడంతోపాటు, ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుంది. భారతమాల, సాగరమాల వంటి వ్యూహాత్మక కార్యక్రమాలు సరుకు రవాణాను మెరుగుపరుస్తూ, రవాణా మౌలిక సదుపాయాలను మరింత సమర్థంగా తీర్చిదిద్దుతూ, రవాణా వ్యవస్థలను ఆధునికీకరిస్తూ.. దేశ తయారీ, వాణిజ్య లక్ష్యాలను ముందుకు తీసుకెళ్తున్నాయి.

ఆర్థిక కారిడార్లు, ఎక్స్‌ప్రెస్ రహదారులు, కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధి ద్వారా కీలకమైన అంతరాలను పరిష్కరిస్తూ.. భారతమాల పరియోజన దేశంలో మౌలిక సదుపాయాలను ముందుకు తీసుకెళ్తోంది. మేకిన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా.. రవాణా సంబంధిత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, కీలకమైన కేంద్రాలతో అనుసంధానాన్ని మెరుగుపరిచి పారిశ్రామిక వృద్ధిని పెంపొందించడం, సురక్షితమైన, మరింత ప్రామాణికమైన రవాణా వ్యవస్థలను నెలకొల్పడంపై ఈ కార్యక్రమం ప్రధానంగా దృష్టి పెడుతుంది. ఈ కార్యక్రమం ఆర్థిక వృద్ధిని పెంపొందించడమే కాకుండా.. దేశీయంగా తయారీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా ఉపయోగపడుతుంది. రవాణా, సంబంధిత మౌలిక సదుపాయాల్లో భారత్ మరింత స్వావలంబన సాధించేలా భరోసా ఇస్తుంది. 2017లో ఆమోదం పొందినప్పటి నుంచి, ఈ కార్యక్రమం గణనీయమైన పురోగతి సాధించింది:

జాతీయ ర

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

హైదరాబాద్ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్వాగతించారు. ఏప్రిల్ 16 వరకూ ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడ్రోజుల్లోనే 100 ఎకరాల్లో చెట్లు నరికివేయడంపై సుప్రీంకోర్టు సైతం విస్మయం వ్యక్తం చేసిందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. 1973లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పెట్టినప్పుడు 2,374 ఎకరాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ ఆ భూములను లాక్కుంటుందని రఘునందన్ రావు మండిపడ్డారు.

రాహుల్ గాంధీ ప్రశ్నించరా...

ఈ సందర్భంగా ఎంపీ రఘునందర్ రావు మాట్లాడుతూ.."సుప్రీంకోర్టు తీర్పు విద్యార్థులు సాధించిన సమైక్య విజయం. విద్యార్థులు రోడ్డెక్కి నిరసన తెలిపినప్పుడు పోలీసులు అమానవీయంగా ప్రవర్తించారు. యూనివర్సిటీలో పిల్లల జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లిన దృశ్యాలు రాహుల్ గాంధీకి ఎందుకు కనిపించలేదు. మా నానమ్మ ఇచ్చిన భూములను ఎందుకు లాక్కుంటున్నావని రాహుల్ గాంధీ అడిగారా?. రాహుల్ అడిగి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు. కోర్టులో ఉన్న అంశంపై ఇంతకంటే ఎక్కువ మాట్లాడడం సరికాదు. ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు విద్యార్థులకు అనుకూలం, వారి విజయానికి నిదర్శనం. భవిష్యత్తులో విద్యార్థుల భూములు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకుండా అడ్డుకుంటాం. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలి. వాళ్లూ చట్టం ప్రకారం ఇంటి కాంపౌండ్‌లో ఉన్న చెట్టు నరకాలన్నా అనుమతులు తప్పనిసరి.

విద్యార్థుల పక్షానే..

ఒక్క చెట్టుకే అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితుల్లో.. మూడ్రోజుల్లో 100 ఎకరాల్లో వేల కొద్దీ చెట్లను నరికివేయడంపై సుప్రీంకోర్టు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఈ చట్టాలు, నిబంధనలు అధికారులకు తెలియదని నేను అనుకోవడం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నెల రోజుల్లో నిపుణుల కమిటీ వేయాలి. విద్యార్థుల పక్షాన నిలబడతాం. వారి పోరాటాన్ని అభినందిస్తూ వారి వెంట ఉంటాం. 1973లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పెట్టినప్పుడు 2374 ఎకరాలను ప్రభుత్వం ఇచ్చింది. ఇందిరమ్మ రాజ్యమని రోజూ చెప్పే రేవంత్ రెడ్డి.. ఇందిరమ్మ హయాంలో ఇచ్చిన భూములను వ్యాపారం కోసం ఎలా వాడతారు?. చెరువులు, కుంటల్లో అక్రమ నిర్మాణాలను తొలగించి పర్యావరణాన్ని రక్షించేందుకు హైడ్రా తెచ్చానని సీఎం రేవంత్ అన్నారు. మరికడ వందల ఎకరాల్లో చెట్లను నరికి, వన్య ప్రాణులకు ఇబ్బంది కలిగిస్తుంటే ఎలా?. అమ్మ బతికున్నప్పుడు అన్నం పెట్టలేనోడు.. పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్టు రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.

ఆ రెండు పార్టీలూ ఒక్కటే..

పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు సెంట్రల్ యూనివర్సిటీ మొహం చూడని యువరాజు(కేటీఆర్) ఇప్పుడు నంగనాచి కబుర్లు చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి సెంట్రల్ యూనివర్సిటీ భూములపై మాట్లాడే నైతిక హక్కు లేదు. ఆ పార్టీ విశ్వసనీయత కోల్పోయింది. బీఆర్ఎస్ వాళ్లు విద్యార్థుల ముందుకెళ్లి మొసలి కన్నీళ్లు కార్చుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ నాణేనికి బొమ్మా, బొరుసు వంటివి. పదేళ్లపాటు వాళ్లు పచ్చగున్న దగ్గర తిని, వెచ్చగున్న చోట పడుకున్నారు. గులాబీ జెండా మీద ఎమ్మెల్యే అయ్యి, మూడు రంగుల జెండా మీద పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేశారు. ఈ రెండు పార్టీలది వీణా-వాణి లా విడదీయరాని బంధం'' అని విమర్శించారు.

వేరువేరు ప్రాంతాల్లో పిగుగులు.. ఒకరు మృతి, ఐదుగురికి గాయాలు !

కర్నూలు, ఏప్రిల్ 3: కందనాతిలో ఈరోజు (గురువారం) పిడుగుపాటుకు గురై ఒక బాలుడు మృతి చెందాడు. ఎమ్మిగనూరు మండలం కందనాతిలో.. రవి (15) అనే బాలుడు పొలం పనులు చేస్తుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. బాలుడు రవి చెట్టు కిందికి చేరుకునేలోపే పిడుగు పడింది.

రవి అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు పొలంలో పనిచేస్తున్న పలువురికి గాయాలవ్వగా.. వారిని వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవి మరణంతో అతని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు.

పిడుగుపాటుకు ఐదుగురికి తీవ్ర గాయాలు..

జిల్లాలోని సి.బెళగల్ మండలంలో గురువారం భారీ వర్షాలకు పిడుగుపాటుకు ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలో అకస్మాత్తుగా భారీ వర్షం పడటంతో, దాదాపు 50 మంది వాహనదారులు ఇనగండ్ల క్రాస్ రోడ్‌లోని బస్ స్టాండ్‌లో తలదాచుకున్నారు.

ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడటంతో బస్ స్టాండ్‌లో అకస్మాత్తుగా పిడుగు పడింది. దీంతో బస్ స్టాండ్‌లో ఉన్న ఐదుగురు పిడుగుపాటు కారణంగా తీవ్రంగా గాయపడ్డారు. గాయాలైన ఐదుగురిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటలకు తరలించారు. ఇనగండ్ల క్రాస్ రోడ్డులోని బస్టాండ్.. పిడుగుపాటుకు పాక్షికంగా దెబ్బతింది.

పిడుగు పాటు .. బాలుడి మృతి , పలువురికి గాయాలు

కర్నూలు, ఏప్రిల్ 3: కర్నూలు జిల్లాలోని కందనాతిలో పిడుగు పడి బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది.ఎమ్మిగనూరు మండలం, కందనాతిలో రవి (15) అనే బాలుడు పొలం పనులు చేస్తుండగా ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. బాలుడి సమీపంలో చెట్టు కిందకు చేరేలోగా పిడుగు పడింది. దీంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు.

అతనితోపాటు పొలంలో పనిచేస్తున్న పలువురికి గాయాలు కాగా వారిని వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవి మృతితో అతని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. చేతికొచ్చిన కొడుకు మరణించడం తట్టుకోలేక దుఃఖించారు.

పిడుగుపాటుకు ఆరుగురికి తీవ్ర గాయాలు

సి.బెళగల్ మండలంలో గురువారం కురిసిన భారీ వర్షాలకు పిడుగు పాటుకు ఐదుగురుకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలో గురువారం ఒక్కసారిగా భారీ వర్షం రావడంతో వాహనదారులు ఇనగండ్ల క్రాస్ రోడ్డు లో ఉన్న బస్టాండ్ లో దాదాపు 50 మంది వరకు తలదాచుకున్నారు. భారీ వర్షానికి ఉరుములు, మెరుపులు రావడంతో ఒక్కసారిగా బస్టాండ్ పై పిడుగుపాటు సంభవించింది.బస్టాండ్ లో ఉన్నలో ఉన్న ఇనగండ్ల గ్రామానికి చెందిన రాఘవేంద్ర, సంధ్య పోగు దేవవరం, సి.బెలగల్ మండలంలోకంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పులకుర్తి గ్రామానికి చెందిన బోయ సుధాకర్, అనుగొండ గ్రామానికి చెందిన ఈడిగ లక్ష్మీనారాయణ, గుండ్రేవుల గ్రామానికి చెందిన దస్తగిర్లకు పిడుగుపాటుతో తీవ్ర గాయాలయ్యాయి.

గాయాలైన ఐదుగురిని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటలకు తరలించారు. వీరిలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ అపస్మారక స్థితిలో ఉన్నారని, కాళ్లలో చలనం లేదని , అలాగే గుండ్రేవుల గ్రామానికి చెందిన దస్తగిరికి కుడి చేయి, కుడి కాలులో చలనం కోల్పోయారని, దేవవరంకు కళ్ళు వాపులు వచ్చాయని, లక్ష్మీనారాయణకు, రాఘవేంద్రకు కాళ్లకు గాయాలయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. పిడుగుపాటుకు ఇనగండ్ల క్రాస్ రోడ్ ఉన్న బస్టాండ్ పాక్షికంగా దెబ్బతినింది.

పిడుగుపాటుకు ఒక్కసారిగా బస్టాండ్ లో ఉన్నవారుమంతా అయోమయానికి గురయ్యామని ప్రత్యక్ష సాక్షి ధనుంజయ తెలిపారు. అలాగే పిడుగుపాటుకు గురైన ఐదుగురిని , సి.బెళగల్ టిడిపి సీనియర్ నాయకుడు పోలకల్ చిన్న తిమ్మప్ప కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీఓ, ఎమ్మార్వో :సి.బెళగల్ మండలంలో పిడుగుపాటు సంభవించిన ఘటనా స్థలాన్ని సి.బెళగల్ మండల అభివృద్ధి అధికారిని ఎం. రాణెమ్మ, ఇన్చార్జి తహసిల్దార్ పురుషోత్తముడు పరిశీలించారు. ఘటన జరిగిన తీరును ప్రత్యక్ష సాక్షులను అడిగి తెలుసుకున్నారు.

గ్రామ ప్రాంతాల్లో వైద్య వృత్తి నిపుణుల సంఖ్యను పెంచి వారి సేవల లభ్యతను మెరుగుపరచే దిశగా చర్యలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:ప్రస్తుతానికి, దేశంలో మొత్తం 1,18,190 ఎంబీబీఎస్ సీట్లతో పాటు 74,306 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు ఉన్నాయి.

నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) అందజేసిన సమాచారం ప్రకారం, ఇంగ్లిషు వైద్యం చేసే 13,86,150 మంది నమోదైన డాక్టర్లుండగా, ఆయుష్ వైద్య వ్యవస్థలో 7,51,768 మంది నమోదైన ప్రాక్టీషనర్లు ఉన్నారని ఆయుష్ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలోపతి (ఇంగ్లిషు వైద్యం), ఆయుష్ వ్యవస్థలలో 80 శాతం మంది నమోదైన ప్రాక్టీషనర్ల సేవలు అందుబాటులో ఉన్నాయనుకొంటే, దేశంలో వైద్యుడు, జనాభా.. ఈ రెండిటి నిష్పత్తి 1:811గా ఉందని అంచనా.. ఈ లెక్కన ప్రతి 811 మందికి ఒక వైద్యుడు ఉన్నారు.

దేశంలో డాక్టరు- వైద్య వృత్తినిపుణుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, తీసుకొంటున్న నిర్ణయాలలో ఈ కింది అంశాలు భాగంగా ఉన్నాయి:

జిల్లా, రెఫరల్ ఆసుపత్రిని ఉన్నతీకరించడం ద్వారా కొత్త వైద్య కళాశాలను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన కేంద్ర ప్రాయోజిత పథకం. దీనిలో భాగంగా 157 మెడికల్ కాలేజీలకు ఆమోదం తెలిపారు. వీటిలో 131 కొత్త వైద్య కశాశాలలు ఇప్పటికే తమ కార్యకలాపాలను మొదలుపెట్టాయి.

ఇప్పటికే పనిచేస్తున్నరాష్ట్ర ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను పటిష్టపరచడానికీ స్థాయి పెంచడానికీ ఉద్దేశించిన కేంద్ర ప్రాయోజిత పథకం. దీని ద్వారా ఎంబీబీఎస్, పీజీ సీట్లను పెంచనున్నారు.

"ప్రధాన మంత్రి స్వాస్థ్య సురక్ష యోజన (పీఎంఎస్ఎస్‌వై) పరిధిలోని "సూపర్ స్పెషాలిటీ బ్లాకులను నిర్మించడం ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాయిని పెంచే కార్యక్రమం"లో భాగంగా మొత్తం 75 ప్రాజెక్టులకు ఆమోదం తెలపగా, వాటిలో 71 ప్రాజెక్టుల పనులు పూర్తి అయ్యాయి.

కొత్తగా ఎయిమ్స్ లను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించిన కేంద్ర రంగ పథకంలో భాగంగా, 26 ఎయిమ్స్ లకు ఆమోదాన్ని తెలిపారు. వీటిలో 19 ఎయిమ్స్ లలో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించారు.

గ్రామీణ ప్రాంతాల్లో, మారుమూల ప్రాంతాల్లో వైద్యుల అందుబాటును మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, నిర్ణయాలలో ఈ కింది అంశాలు భాగంగా ఉన్నాయి: -

ఎంబీబీఎస్ పాఠ్యప్రణాళికలో ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రామ్ (ఎఫ్ ఏపీ)ని కూడా కలిపారు. గ్రామాల్లో ఉండే వారికి సైతం సమాన ఆరోగ్యసంరక్షణ సౌలభ్యాన్ని సమకూర్చడం దీని ఉద్దేశం. వైద్య కళాశాలలు గ్రామాలను దత్తత తీసుకోవడం, ఆ గ్రామాల్లోని కుటుంబాలను ఎంబీబీఎస్ విద్యార్థులు దత్తత తీసుకోవడం ఎఫ్ఏపీలో భాగమే.

ఎన్ఎంసీలలో డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాంలో భాగంగా, వైద్య కళాశాలల పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల్లో రెండో సంవత్సరం, మూడో సంవత్సరం విద్యార్థులను జిల్లా ఆసుపత్రులకు పంపుతారు.

గ్రామీణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలలో సేవలను అందిస్తున్న స్పెషలిస్టు డాక్టర్లకు, వారు నివసించే క్వార్టర్లకు వర్తించేటట్లు 'హార్డ్ ఏరియా అలవెన్సు'ను ఇస్తారు.

వల్లె ప్రాంతాలు, సుదూర ప్రాంతాలలో సీజేరియన్ సెక్షన్ కాన్పులను నిర్వహించడానికి స్పెషలిస్టుల లభ్యతను పెంచడానికి గాను గైనకాలజిస్టులు, అత్యవసర ప్రసవ సంబంధి సంరక్షణ (ఈఎంఓసీ) శిక్షణను పొందినివారు, శిశువ్యాధిచికిత్సకులు, అనస్తెటిస్టులు, ప్రాణరక్షక నొప్పినివారక నైపుణ్యాలలో (ఎల్ఎన్ఏఎన్) శిక్షణ పొందిన వైద్యులకు గౌరవ భృతిని చెల్లిస్తారు.

కాన్పు సమయాల్లో తల్లీబిడ్డల మరణాలను తగ్గించే లక్ష్యంతో నిర్వహించే ఏఎన్‌సీ చెకప్, రికార్డింగులను కాలానుగుణంగా నిర్వహించడానికి వైద్యులకు ప్రత్యేక ప్రోత్సాహకాలతోపాటు ఏఎన్ఎంలకు ప్రోత్సాహకం. అలాగే యౌవన దశలో సంతానోత్పత్తి, సెక్సువల్ హెల్త్ సంబంధిత కార్యకలాపాల నిర్వహణకు కూడా ప్రోత్సాహకాలు అందజేయడం.

స్పెషలిస్టులను ఆకట్టుకోవడానికి వారు కోరేటంత జీతాన్ని ఇచ్చే అవకాశాన్ని రాష్ట్రాలకు కల్పించారు. "మీకు ఎంత కావాలో చెప్పండి, మేం చెల్లిస్తాం" తరహా వ్యూహాల అమలులో సరళత్వానికి చోటిచ్చారు.

కష్టమైన ప్రాంతాల్లో ఉంటూ సేవలను అందిస్తున్న సిబ్బందికి వారికి నచ్చిన పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులలో చేరడానికి నగదేతర ప్రోత్సాహకాలను అందించడంతోపాటు గ్రామీణ ప్రాంతాలలో వసతి ఏర్పాట్లను మెరుగుపరచడం.. ఈ వెసులుబాట్లను ఎన్‌పెహెచ్ఎంలో భాగంగా ప్రవేశపెట్టారు.

స్పెషలిస్టుల కొరతను అధిగమించడానికి ఎన్‌హెచ్ఎంలో భాగంగా వైద్యులకు అనేక నైపుణ్యాలను అలవరచే కార్యక్రమానికి మద్దతివ్వనున్నారు. ఆరోగ్య రంగంలో మెరుగుదల లక్ష్య సాధనను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే అందుబాటులో ఉన్న మానవ వనరులలో నైపుణ్యాలను అభివృద్ధిపరచడం ఎన్ఆర్‌హెచ్ఎం (నేషనల్ రూరల్ హెల్త్ మిషన్)లో మరో ప్రధాన వ్యూహంగా ఉంది.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి అనుప్రియ పటేల్ ఈ రోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ విషయాలు తెలిపారు.

భూమి, భుక్తి, విముక్తి కోసం దొడ్డి కొమురయ్య చూపిన చొరవ ఎనలేనిది : ఎమ్మెల్యే కృష్ణారావు

హైదరాబాద్, ఏప్రిల్ 3:తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర చిరస్మరణీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఇవాళ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్ పేట అంజయ్య నగర్‌లో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమానికి కృష్ణారావుతోపాటు ఎమ్మెల్సీ నవీన్ కుమార్, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య చూపిన చొరవ ఎనలేనిది అన్నారు. ప్రజల దుర్భరమైన పరిస్థితులను నివారించేందుకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ గౌడ్, కర్రే జంగయ్య, ఇర్ఫాన్, వేంకల హరినాథ్, మక్కల నర్సింగరావు, రాజయ్య, లింగం, సంపత్, హైలెష్, తిరుపతి, పోచయ్య, మక్కాల సత్యనారాయణ, బాలరాజ్ నగేష్, పిట్ల రాజు ముదిరాజ్, అశోక్, ఉమా, బురి యాదగిరి, మోహన్ ముదిరాజ్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రంక్ లైన్ అవుట్ లెట్ సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 3:మన్సురాబాద్ డివిజన్‌లోని స్వాతి రెసిడెన్సి దగ్గర నిలిచిపోయిన ట్రంక్ లైన్ అవుట్ లెట్ సమస్యను పరిష్కరిస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ ఫేస్ ? 2, లక్ష్మి భవాని కాలనీ, టీ నగర్, కెవిఎన్ రెడ్డి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, అంజలి రెసిడెన్సి, స్వాతి రెసిడెన్సి, లక్ష్మీ ప్రసన్న కాలనీ, ఆదర్శనగర్, పవన్ గిరి కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ ఫేస్-2 కాలనీల ప్రజలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ట్రంకులైన్ పనుల్లో భాగంగా పక్కనే ఉన్న ప్రైవేటు స్థలం నుండి డ్రైనేజీ లైన్ వెళుతున్న నేపథ్యంలో కొందరు నాయకులు, అట్టి స్థల యజమాని బెదిరించి ట్రంక్ లైన్ వెళ్లకుండా నిరాకరించారని తెలిపారు. ట్రంక్ లైన్ అవుట్ లైట్ పనుల్లో ఆయా కాలనీవాసులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరోసారి ప్రైవేట్ స్థలం యజమానితో మాట్లాడి ట్రంక్ లైన్ అవుట్ లెట్ ఏర్పాటుకు కృషి చేస్తానని భరోసానిచ్చారు. రాజకీయాలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, అనిల్ కుమార్, పలు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం : కలెక్టర్ సంతోష్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3: అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ప్రభుత్వం అందజేస్తుందని జరుగుతుందని జిల్లా కలెక్టర్ సంతోష్ ,ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిలు అన్నారు. గురువారం బిజినేపల్లి మండలం కేంద్రంతో పాటు,మంగనూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారుల వినియోగించుకోవాలన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు,పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని అన్నారు.ఈ పథకం ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని అన్నారు.లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావు గా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారు లను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,మండల నాయకులు,గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వర్షానికి పిడుగు పడి దాదాపు 20 మేకలు మృతి

సదాశివపేట ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో విషాద సంఘటనలు చోటుచేసుకున్నాయి. వర్షానికి పిడుగు పడి దాదాపు 20 మేకలు మృతి చెందాయి. సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలం ఇషిర్థబాద్‌లో ఈ ఘటన జరిగింది.గ్రామంలోని లచ్చయ్యకు చెందిన 20 మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయి. దీంతో గొర్రెల కాపరి లచ్చయ్య కన్నీరు మున్నీరయ్యారు.ఇక, సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ శివారులో ఉన్న ఓ గోదాం ప్రహరీ గోడ వర్షం కారణంగా కూలి ఒకరు చనిపోయారు. మృతుడిని గజ్వేల్‌కు చెందిన ఇమ్మత్‌ఖాన్(55)గా గుర్తించారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్ర ప్రకటించింది.

ప్రజలకు బస్సులను మరింత చేరువ చేసేలా ఆర్టీసీ ప్రయత్నాలు : కూకట్‌పల్లి డిప్యూటీ రీజనల్ మేనేజర్

హైదరాబాద్, ఏప్రిల్ 3: కొత్తగా ఏర్పడిన కాలనీలు, బస్తీల ప్రజల సౌకర్యార్థం బస్సులను నడిపించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు కూకట్‌పల్లి డిప్యూటీ రీజనల్ మేనేజర్ జి అపర్ణ కళ్యాణి తెలిపారు. ఇవాళ ప్రశాంత్ నగర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు బస్సులను మరింత చేరువ చేసి నడిపించేందుకు ఆర్టీసీ ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు.

ఈ నేపథ్యంలోనే కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి, మియాపూర్ 2, జీడిమెట్ల మేడ్చల్ హెచ్‌సీయూ (హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ) డిపోల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు బస్సు సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో మొత్తం 711 బస్సులు ప్రజా రవాణా కోసం పనిచేస్తున్నాయని, వాటిలో 543 బస్సులు ఆర్టీసీకి చెందినవి కాగా.. 163 బస్సులు అద్దెకు నడుస్తున్నాయన్నారు. వాటిలో 154 ఎలక్ట్రిక్ బస్సులు ప్రజలకు రవాణా అందిస్తున్నాయని తెలిపారు.

ఫతేనగర్‌కు బస్సు సౌకర్యం పున : పరిశీలిస్తాం..

ఫతేనగర్‌కు బస్సు సౌకర్యం కల్పించే అంశాన్ని పున: పరిశీలిస్తామని అపర్ణ కళ్యాణి తెలిపారు. గతంలో ఫతేనగర్ మీదుగా అమీర్‌పేట్, కోఠి, మెహిదీపట్నం తదితర ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు ఉండేవని ఫతేనగర్ ఫ్లైఓవర్ పై డివైడర్లు ఏర్పాటు చేసిన కారణంగా బస్సులు తిరగలేని పరిస్థితిలో ఉన్నందున అప్పటి అధికారులు బస్సులను నిలిపివేసినట్లు పేర్కొన్నారు.

ప్రజల సౌకర్యార్థం ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో పున : పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా జగద్గిరిగుట్ట ఈసీఐఎల్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని విలేకరులు సూచించారు. వారి సూచన మేరకు ఉన్నతాధికారులతో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

కేసీఆర్ హయాంలోనే దుబ్బాక నియోజకవర్గం సస్యశ్యామలం : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

మెదక్, ఏప్రిల్ 3: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలోనే దుబ్బాక నియోజకవర్గం సస్యశ్యామలం చెందిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పిల్ల కాలువలు కూడా చేపట్టడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.

ఇవాళ దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట, గాజులపల్లి గ్రామాల్లో మెయిన్ కెనాల్ కాల్వ ద్వారా రెండు గ్రామాల ప్రజలు సొంత డబ్బులతో పిల్ల కాలువలను జేసీబీ ద్వారా నిర్మించుకొని చెరువులు నింపుకోవడం అభినందనీయమన్నారు.

స్వయంగా రైతులే జేసీబీల ద్వారా..

ప్రభుత్వం చేయాల్సిన పనిని రైతులు ముందుకు వచ్చి సొంత డబ్బులతో మెయిన్ కెనాల్ ద్వారా పిల్ల కాలువతో చెరువులు నింపుకొని పంటలు పండించుకోవడానికి భగీరథ ప్రయత్నం చేయడం పట్ల ఆయన రైతులను అభినందిస్తూ పటేల్ కుంట, పెద్ద చెరువు, కుమ్మరి కుంట, కన్నె కుంటల మత్తడిల వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మల్లన్న సాగర్ నిర్మించడంతో దుబ్బాక నియోజకవర్గంలో లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా మెయిన్ కెనాల్ నిర్మించి రైతులకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ పెద్ద కాలువలు నిర్మించారని.. మండే ఎండలో చెరువులు అలుగు పారాయని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం మెయిన్ కెనాల్ నుంచి చిన్న కాలువలు తీయడంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో స్వయంగా రైతులే జేసీబీల ద్వారా చేసుకుంటున్నట్లు ఇదే విషయాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావించినట్లు ఆయన గుర్తు చేశారు.

రామాయంపేట్ కెనాల్, శంకరంపేట కెనాల్, దుబ్బాక కెనాల్, సంగారెడ్డి కెనాల్ నుండి నీళ్లు వదిలితే యాసంగి వరి పంటలు పండేవని.. పిల్ల కాలువలు మరమ

ఏఐతో ప్రతీ రంగంలో అద్భుతమైన ప్రగతి

–జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 3: కృత్రిమ మేధస్సును ఉపయోగించి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రూపొందించాలని జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ టీ కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. ఇవాళ జేఎన్టీయూహెచ్ ఐటీ విభాగంలో స్పిరిట్ 2025లో భాగంగా నిర్వహించిన జనరేటివ్ ఏఐ వర్క్ షాప్‌ను వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ జీవీ నరసింహారెడ్డిలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సును ప్రతీ రంగంలో ఉపయోగించి అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. విద్య, ఉపాధి, వ్యాపార పరంగా ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు గతంలో జరిగిన పరిశోధనలోని లోపాలపై.. నూతన ఆవిష్కరణల కోసం బలమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి ఇష్టంతో చదువుకోవాలన్నారు.

ప్రకృతికి అనుగుణంగా ముందుకు సాగాలని.. నూతన పరిశోధనలు చేసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ఉమారాణి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఈపీ 2020 మన దేశంలో మేధా పునరుజ్జీవనోద్యమం: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:గత పది సంవత్సరాల్లో భారత్‌లో విద్యారంగం చారిత్రక మార్పునకు లోనైందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రశంసించారు. జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఈపీ 2020)ని మన దేశంలో చోటు చేసుకొన్న మేధా పునరుజ్జీవనోద్యమంగా ఆయన అభివర్ణించారు. ఈ ఎన్ఈపీ విద్య ద్వారా, నవకల్పన ద్వారా ఒక స్వయంసమృద్ధ, ప్రపంచ స్థాయిలో పోటీపడగలిగే దేశ ఆవిష్కారానికి బాటను పరుస్తోందని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పొందుపరిచిన ఒక సందేశంపై ప్రధాని స్పందిస్తూ:

"గత పదేళ్లలో భారత్‌లో విద్యారంగం ఎలా ఒక చారిత్రక మార్పునకు లోనైందో కేంద్ర మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ప్రధానంగా చెప్పారు. ఎన్ఈపీ 2020 ఒక సంస్కరణకన్నా మించింది. ఇది మన దేశంలో మేధా పునరుజ్జీవనోద్యమం. విద్య బోధన, నవకల్పనల అండతో ఒక స్వయంసమృద్ధమైన, ప్రపంచ దేశాలతో పోటీపడగలిగిన దేశ నిర్మాణానికిది బాటవేస్తోంది" అని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదరాబాద్, ఏప్రిల్ 3:ఈనెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు.

ఇవాళ కూకట్‌పల్లిలో శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరుగుతున్న పక్కతి విధ్వంసంపై ప్రజలకు అవగాహన కల్పించాలని.. కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను ఏకం చేయాలన్నారు.

నాడు మాజీ సీఎం కేసీఆర్ హరితహారంతో ప్రకృతిని కాపాడితే.. నగరంలో ఆక్సిజన్ శాతం పెరిగిందని, చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు జలకలతో రాష్ట్రం పరిపూర్ణంగా ఉండేదన్నారు.. కానీ నేడు ఆ పరిస్థితులు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజలు రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలను జాగృతం చేస్తూ.. ప్లీనరీ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎర్రవల్లి సతీష్ రావు, గోపరాజు శ్రీనివాసరావు, కలిదిండి రోజా, బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, మెడిప్లస్ శ్రీనివాస్, సయ్యద్ ముజీద్, మారబోయిన రవి యాదవ్, శ్రీకాంత్, సాయి, మిద్దెల మల్లారెడ్డి, ఆర్కే గౌడ్, తిరుమలేష్, శ్రీనివాస్ గౌడ్, సలీం పాషా, బాబుయిమా, ఎ.డి.వి శ్రీకాంత్, పండరి శ్రీకాంత్, నక్క శ్రీనివాస్, కలీం, వెంకటేష్ యాదవ్, వెంకట్రావు తదితరులు ఉన్నారు.

స్టార్టప్ మహాకుంభ్‌ను ప్రారంభించనున్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:ఈ నెల 3 నుంచి 5 వరకు భారత్ మండపంలో జరగనున్న స్టార్టప్ మహాకుంభ్ రెండో ఎడిషన్‌ను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్ ప్రారంభించనున్నారు. దేశ ఆర్థిక వృద్ధికి మరింతగా దోహదపడడంతోపాటు భారత వికాసాన్ని ప్రపంచానికి చాటడం ఈ కార్యక్రమ లక్ష్యం. వాణిజ్యం–పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్– సమాచార సాంకేతిక శాఖల సహాయ మంత్రి శ్రీ జితిన్ ప్రసాద ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేకోపన్యాసం చేస్తారు.

అద్వితీయ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, ఆలోచనాపరులంతా ఒక్క వేదికపైకి వచ్చి తమ భావాలను పంచుకోవడానికి, చిరస్థాయిలో నిలిచేలా అనుబంధాలను ఏర్పరచుకోవడానికి అమూల్యమైన వేదికగా ఇది నిలుస్తుంది. సృజనాత్మకత, సహకారాన్ని పెంపొందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ.. స్టార్టప్ మహాకుంభ్ భవిష్యత్ పారిశ్రామికవేత్తల విజయానికి పునాదులు వేస్తుంది. ఈ ఏడాది ఎడిషన్ సందర్భంగా.. కలకత్తా ఐఐఎం, కాశీపూర్ ఐఐఎం, భిలాయ్ ఐఐటీల నుంచి పచ్చినవి సహా 45కు పైగా అంకుర సంస్థల నుంచి గిరిజన వ్యవస్థాపకులు కూడా వేదికను పంచుకోనున్నారు.

పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం సంయుక్త కార్యదర్శి శ్రీ సంజీవ్ కార్యక్రమ ఇతివృత్తాన్ని వివరించారు. ఆయన మాట్లాడుతూ.. "దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా (జిలే సే జగత్ తక్) ఉన్న అంకుర సంస్థలు, పారిశ్రామిక 'మహారథుల' నిజమైన సంగమం ఇది. దేశంలోని అనేక జిల్లాలతోపాటు 50 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్న ఈ కార్యక్రమం.. వారి మధ్య అనుసంధానానికి, సహకారానికి గొప్ప అవకాశంగా నిలుస్తుంది. ఓవైపు భారత్ లో తయారైన ఫ్లయింగ్ టాక్సీని ప్రదర్శిస్తుండగా, మరోవైపు కొరియా వంటి దేశాలు 11 స్టార్టప్‌లతో ప్రదర్శన వేదికలను ఏర్పాటు చేస్తున్నాయి. నేపాల్ అతిపెద్ద ప్రదర్శన వేదికను ఏర్పాటు చేస్తోంది. నేపాల్ లోని ఓ అంకుర సంస్థ పర్యావరణ హిత ఇంధనంతో నడిచే రెండు దశల రాకెట్ ను ప్రదర్శిస్తోంది. వచ్చే మూడు రోజుల్లో మరిన్ని కొత్త ఆలోచనలు, మేధోసంపన్నమైన చర్చల కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను" అన్నారు.

ఈ ప్రతిష్ఠాత్మక స్టార్టప్ కార్యక్రమ తొలి ఎడిషన్ ను 48,581 మంది సందర్శించారు. 26కు పైగా రాష్ట్రాలు, 14కు పైగా దేశాల నుంచి అత్యుత్తమ స్టార్టప్ లు, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థలు, యూనికార్న్ సంస్థలు సహా 1306 ప్రదర్శనలను అందులో నిర్వహించారు. 300కు పైగా ఇంక్యుబేటర్లు, సత్వర వృద్ధి చోదక సంస్థలు, ఫ్యామిలీ ఆఫీసులతోపాటు 200కు పైగా ప్రముఖ ఏంజెల్ ఇన్వెస్టర్లు, వెంచర్ క్యాపిటలిస్టులు ఇందులో పాల్గొన్నారు.

వివిధ రంగాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ఇంక్యుబేటర్లు, యాక్సిలరేటర్లు, పారిశ్రామిక ప్రముఖులు సహా దేశంలోని అంకుర సంస్థల వ్యవస్థనంతటినీ ఈ స్టార్టప్ మహాకుంభ్ ఒక్కచోట చేరుస్తుంది. ఫిక్కి, అసోచామ్, ఐవీసీఏ, బూట్‌స్ట్రాప్ అడ్వైజరీ– ఫౌండేషన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుండగా.. సిడ్బి, జీఈఎం, ఈసీజీసీ, ఎలక్ట్రానిక్స్– సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ, డీపీఐఐటీ స్టార్టప్ ఇండియా సహకరిస్తున్నాయి.

బొగ్గు గనుల వేలం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:2020 నుంచి వాణిజ్య బొగ్గు గనుల వేలం ద్వారా మొత్తం 109 బొగ్గు గనులను కేటాయించగా, వీటిలో 15 గనులు పనిచేస్తున్నాయి. అదే సమయంలో, 392 బొగ్గుయేతర (నాన్–కోల్)ప్రధాన ఖనిజాల బ్లాకులకు వేలం నిర్వహించగా, వాటిలో 32 బ్లాకుల్లో నిర్వహణ కార్యకలాపాలు సాగుతున్నాయి.

రాజస్థాన్‌లో వాణిజ్య బొగ్గు గనుల వేలంలో బొగ్గు, లిగ్నైటు గనులను వేటినీ బొగ్గు మంత్రిత్వ శాఖ కేటాయించలేదు.

పర్యావరణ అనుమతులు, భూ సేకరణ సహా అనేక ముఖ్య చర్యలను బొగ్గు శాఖ చేపడుతూ, గనుల నిర్వహణ కార్యకలాపాలలో అవుతున్న జాప్యాన్ని నివారిస్తోంది. నిర్దిష్ట కాలాల్లో సమీక్షల నిర్వహణతోపాటు బ్లాకుల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయడానికి సంబంధిత రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శి (ఎంఓఈఎఫ్, సీసీ), బొగ్గు నియంత్రణదారు సంస్థ (సీసీఓ), సీఎంపీడీఐఎల్‌లు సభ్యులుగా ఉంటూ బొగ్గు శాఖ కార్యదర్శి అధ్యక్షతన పనిచేసే ఒక పర్యవేక్షక సంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ఈ సమాచారాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి లోక్‌సభలో ఈ రోజు లిఖితపూర్వకంగా ఇచ్చిన ఒక సమాధానంలో తెలిపారు.

2024-25లో సొంత, వాణిజ్య గనుల్లో రికార్డు స్థాయి ఉత్పత్తి, పంపిణీలు: బొగ్గు శాఖ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:2024–25 లో సొంత, వాణిజ్య తరహా గనుల్లో రికార్డు స్థాయి ఉత్పత్తి, పంపిణీలతో బొగ్గు శాఖ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. మార్చి 31 నాటికి 190.95 మిలియన్ టన్నుల (ఎంటీ) ఉత్పత్తితో మునుపటి ఏడాది సాధించిన 147.11 ఎంటీతో పోల్చినప్పుడు 29.79 శాతం వృద్ధిని నమోదు చేసింది.

బొగ్గు పంపిణీలోనూ గణనీయమైన వృద్ధి నమోదైంది. 2023–24లో 142.79 ఎంటీలుగా ఉన్న పంపిణీ, 2024–25లో 190.42 ఎంటీకి చేరింది. ఈ వృద్ధి 33.36 శాతానికి సమానం. ఈ గణాంకాలు బొగ్గు రంగం దృఢత్వం, సామర్థ్యాలకు తార్కాణంగా నిలుస్తున్నాయి. దేశ ఇంధన అవసరాలను తీరుస్తూ విద్యుత్, ఉక్కు, సిమెంటు వంటి రంగాలకు ఊతంగా నిలుస్తున్న వైనాన్ని చాటుతున్నాయి.

గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే సొంత గనులు 24.72 శాతం ఉత్పాదక వృద్ధి, 27.76 శాతం పంపిణీ వృద్ధిని నమోదు చేసి, కీలక రంగ పరిశ్రమలకు నిరంతరాయ సరఫరాను చేశాయి.

గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే వాణిజ్య ప్రయోజనాలకు ఉద్దేశించిన గనులు అద్భుత వృద్ధిని నమోదు చేశాయి.

ఉత్పత్తిలో 67.32 శాతం, పంపిణీ లో 76.71 శాతం వృద్ధిని నమోదు చేసి భారత బొగ్గు రంగ విస్తృతి, సామర్థ్యాలకు ఉదాహరణగా నిలిచాయి.

ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధన దిశగా చేపడుతున్న వ్యూహాత్మక ప్రణాళికల విజయాన్ని చూపే రికార్డు స్థాయి ఉత్పత్తి, పంపిణీలు, అంతర్జాతీయ స్థాయిలో దిగ్గజ ఆర్థిక వ్యవస్థగా మన స్థానాన్ని సుస్థిరం చేస్తున్నాయి.

బొగ్గు శాఖ తీసుకుంటున్న చర్యలు ఈ రంగంలో సుస్థిర, సమర్థవంత, భవిష్యదభిముఖ వాతావరణాన్ని ప్రోత్సహిస్తూ దేశ అవసరాలను తీర్చడమే కాక, దేశ హరిత అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయి.

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాలన్న ప్రభుత్వ ఆశయంలో బొగ్గు రంగ విజయం కీలకంగా మారింది. దృఢమైన, ఇంధన భద్రత కలిగిన, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న దేశానికి బొగ్గు రంగ విజయం దన్నుగా నిలుస్తోంది. నూతన ఆవిష్కరణలు, సామర్థ్యం, సుస్థిరతల పై దృష్టి పెట్టిన బొగ్గు రంగం పారిశ్రామిక అభివృద్ధికి, ఆర్థిక ప్రగతికి, హరిత భావిష్యత్తుకి భరోసా కల్పిస్తోంది.

రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు : హరీశ్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 3:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందన్నారు.

అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయం. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు.

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు.

ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.. సీఎం సహాయనిధి పథకంపై శంభీపూర్ కృష్ణ

హైదరాబాద్, ఏప్రిల్ 3: సీఎం సహాయనిధి పథకాన్ని అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు.

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని కార్యాలయంలో వేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చొరవతో 15 మందికి మంజూరైన రూ.3 లక్షల 39 వేల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఇవాళ అందజేశారు.

ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ.. ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భరత్ కుమార్, సీనియర్ నాయకులు ఉట్ల శ్రీహరి, గణేష్‌తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి అనేక చర్యలు : ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

వరంగల్, ఏప్రిల్ 3: : మండలంలోని ల్యాదెళ్లలో ఎస్సారెస్పీకి చెందిన భవనాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇవాళ పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా మహిళలకు కుట్టు శిక్షణ, అల్లికలు తదితర రంగాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఇక్కడ ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఎగుమతి చేయడానికి కూడా ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తుందని అన్నారు.

అనంతరం శిక్షణ కేంద్రంలో త్రాగునీటి వసతి, మొక్కల పెంపకం, విద్యుత్తు ఏర్పాటు పనులను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల వి

రాదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మేన శ్రీను, పరకాల ఆర్డీఓ నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో కల్పన తదితరులు పాల్గొన్నారు.

స్టార్ యూనియన్ దై-ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ ప్రపంచ పాదముద్రను విస్తరించింది అంతర్జాతీయ జీవిత బీమా సొల్యూషన్‌ను ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 3:స్టార్ యూనియన్ దాయి – ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎస్ యు డి, లైఫ్ , 2009 నుండి భారతదేశంలో నమ్మకమైన పేరు గాంచిన లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ, గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీ లో ఐ ఎఫ్ ఎస్ సి ఇన్సూరెన్స్ ఆఫీస్ స్థాపించి, తన గ్లోబల్ ఉనికిని విస్తరించింది. ఇది భారత్ యొక్క తొలి అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం. ఈ వ్యూహాత్మక నిర్ణయంతో, ఎస్ యు డి, లైఫ్, తన ఆర్థిక సలహాలో నైపుణ్యం కలిగిన ప్రత్యేక పంపిణీ బృందం ద్వారా, విదేశీనివాసి భారతీయులు , భారతీయ మూలస్తంభాల వ్యక్తులు నివాసిత భారతీయులకు యు ఎస్ డాలర్ లో డెనామినేటెడ్ లైఫ్ ఇన్సూరెన్స్ పరిష్కారాలను అందించేందుకు సిద్ధమైంది. ఈ విస్తరణ లో భాగంగా, ఐ ఎఫ్ ఎస్ సి తన ప్రారంభ అంతర్జాతీయ ఉత్పత్తి అయిన ఐ ఎఫ్ ఎస్ సి ఇంటర్నేషనల్ వెల్త్ క్రియేటర్ ను పరిచయముచేసింది. ఇది ఒక యూనిట్ లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ , ఇది జీవన బీమా రక్షణను మరియు సంపద సృష్టి అవకాశాలను అందించడానికి రూపొందించబడింది.

ఈ వినూత్న ప్లాన్, పాలసీహోల్డర్లను ఐదు విభిన్న అంతర్జాతీయ నిధులల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రేరేపిస్తుంది, వీటిలో ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ యు ఎస్ ఈక్విటీ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ గ్లోబల్ ఈక్విటీ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ యు ఎస్ ట్రెజరీస్ ఫండ్, ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ ట్రెజరీ ఫండ్ ఐ ఎఫ్ ఎస్ సి గిఫ్ట్ కమోడిటీస్ ఫండ్ఉన్నాయి. ప్రతి నిధి, మారుతున్న ఆర్థిక లక్ష్యాలు మరియు ప్రమాదం స్వీకరించడానికి సరిపోయేలా రూపొందించబడింది. ఇది పిల్లల యొక్క అంతర్జాతీయ దేశీయ విద్య కోసం నిధులు సురక్షితం చేయడం, స్వర్ణ సంవత్సరాల కోసం ప్రణాళిక రూపొందించడం లేదా ఆర్థిక భద్రతా జాలాన్ని నిర్మించడం వంటి లక్ష్యాలను సాధించేందుకు ఈ ప్లాన్ లాభదాయకంగా ఉండే, మార్కెట్–లింక్డ్ పెట్టుబడుల విధానాన్ని అందిస్తుంది, ఇది సేకరించిన సంపద యొక్క స్థిరమైన వృద్ధిని నిర్ధారిస్తుంది. ఈ ముఖ్యమైన విస్తరణ సందర్భంగా, స్టార్ యూనియన్ డాయి – ఇచి లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ సి ఈ ఓ అభయ్ తివారీ గారు ఈ క్రింది విధంగా తెలిపారు, "మన గిఫ్ట్ సిటీ శాఖ ప్రారంభం ఐ ఎఫ్ ఎస్ సి ఇంటర్నేషనల్ వెల్త్ క్రియేటర్ పరిచయం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ సమాజానికి మన నిబద్ధతను బలపరుస్తున్నాయి. ఈ ప్రయత్నం యెన్ ఆర్ ఐ ఫై ఐ ఓ ఆర్ ఎల్ లకు ప్రపంచవ్యాప్తంగా విభజించబడిన పెట్టుబడుల ద్వారా జీవిత బీమా పరిష్కారాలు మరియు సంపద సృష్టించే అవకాశాలను అందిస్తుంది. మేము ఐ ఎఫ్ ఎస్ సి లో కొనసాగుతున్న ఆవిష్కరణలు విస్తరణల ద్వారా మా కస్టమర్లకు శాశ్వత ఆర్థిక భద్రతను సాధించేందుకు పనిచేస్తున్నాము."ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఒక చిరస్మరణీయ సందర్భం, ఐ ఎఫ్ ఎస్ సి యమ డి, సి ఓ అభయ్ తివారీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐ ఎఫ్ ఎస్ సినుండి సీనియర్ అధికారులు హాజరయ్యారు.

టారిఫ్‌ల నుంచి రష్యా, ఉత్తర కొరియా దేశాలకు మినహాయింపు ఇచ్చిన ట్రంప్..

న్యూ డిల్లీ ఏప్రిల్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లుగానే చేశారు.

ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించారు. ఒక్కో దేశానికి ఒక్కో టారిఫ్‌ను విధించారు. అత్యధికంగా కంబోడియా దిగుమతులపై 49 శాతం, భారత్‌పై 26 శాతం టారిఫ్‌ను వసూలు చేయనున్నట్లు ప్రకటించారు. అయితే, ఆయన పరస్పర సుంకాల ప్రకటన నుంచి కొన్ని దేశాలకు మినహాయింపు లభించింది. అందులో రష్యా తోపాటు ఉత్తర కొరియా బెలారస్, క్యూబా సహా పలు దేశాలు ఉన్నాయి. ఆయా దేశాలపై ఇప్పటికే పలు ఆంక్షలు ఉన్న నేపథ్యంలో ఈ సుంకాలు వర్తించవని వైట్‌హౌస్ వెల్లడించింది.

ఇప్పటికే అమెరికా ఆంక్షలు ఉన్న ఇరాన్, సిరియా దేశాలు మాత్రం సుంకాల దెబ్బను ఎదుర్కోక తప్పలేదు. ఆయా దేశాలపై 10, 40 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా అధ్యక్షుడు ప్రకటించారు. కాగా, గురువారం వైట్‌హౌస్‌లోని రోజ్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించారు.

అన్ని దేశాల వారూ తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించుకోవచ్చని అధ్యక్షుడు తెలిపారు.

అయితే, కనీసం 10 శాతం సుంకం చెల్లించాలని స్పష్టం చేశారు. ఇక అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధిస్తున్న ఇతర దేశాలపై మాత్రం.. ఆయా దేశాలు విధిస్తున్న సుంకాల్లో సగం మేర తాము విధిస్తున్నట్లు వెల్లడించారు.

భారత్ తమ ఉత్పత్తులపై 52% సుంకం విధిస్తున్నందున, తాము 26% సుంకం విధిస్తున్నట్లు తెలిపారు. చైనాపై 34 శాతం, ఈయూపై 20 శాతం సుంకాలు విధించినట్లు తెలిపారు.

కెనడా మెక్సికో దిగుమతుల పైనా సుంకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి.

ఈక్రమంలోనే ఆయన తాజా ప్రకటనలో ఈ దేశాల ప్రస్తావన లేలేదు.


తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
మహిళా భారతి - తెలంగాణ సంయుక్త
ఆధ్వర్యంలో...
డా. శ్రీభాష్యం అనూరాధ
(తెలుగు అధ్యాపకులు)
"తనబ్